SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చందా వివరాలు

	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 21—7—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుట 57 సంచిక 111 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం చే

ఢిల్లీ ఎ.ఐ.సి.సి. తీర్మానం ధృవీకరణ

తిరుపతి సమావేశంలో నిర్ణయం

లక్ష్యసాధనకు స్థానిక పరిస్థితులనుబట్టి వ్యవహరించేందుకు అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) తిరుపతి, జూలై 20:

ప్రజాస్వామ్యాన్ని రక్షించడం అనే ఉద్యమం క్రింద ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని ఇవ్వాళ ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం ధృవపరిచింది

ఇక్కడ త్యాగరాజ మందిరంలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసుకార్యవర్గం సమావేశానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. 32 మంది కార్యవర్గం సభ్యులలో 31 మంది ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రత్యేక ఆహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశం అనంతరం శ్రీ జి.వి.కొండయ్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పి. పి. సి. కార్యవర్గంవారు ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెసు సంఘం చేసిన తీర్మానాన్ని ఆమోదించారనీ, అయితే ఈ లక్ష్య సాధనకు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడానికి పి. పి. సి. కి వీలు ఉండాలని భావించినట్లు చెప్పారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీ తీర్మానం ఎట్లా జరిగింది, ఎందుకు జరిగింది కార్యవర్గ సభ్యులకు వివరించారు.

ఈతీర్మానాన్ని పార్టీలు కలుసుకొనడం,విలీనం అవడంకాదనీ, పర్దుబాటు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి చర్యలు తీసుకొనడానికి వాస్తవాల పరిశీలిక సంఘాన్ని నియమించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

రిపైరీ అంటున్న ఒక హైకోర్టు జడ్జీ, ప్రసిద్ధ ఆర్థిక వేత్తలను కూడా ఈ సంఘంలో నియమిస్తారనీ, త్వరలోనే ఇందుకు సంబంధించిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనగలదనీ అన్నారు.

చేనేత పరిశ్రమకు దర్యాప్తు సంఘాలు కనీస వేతనాల నిర్ణయానికి సొసైటీల లోపాల పరిశీలనకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20: చేనేత వారి స్థితిగతులను మెరుగు పరచడానికి విరించరగ్గ కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వారు దళారుల బారినుండి విరించడానికి గాను చేనేత ఇబ్బందులలోని పరిస్థితులను పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించింది.

[illegible] శాస్త్రి [illegible] ఆధ్యక్షతన ఏర్పడిన ఈ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కనీస వేతనాల నిర్ణయం, సొసైటీ ఆందుబాటుమీద వుండే మాట నిష్పక్షపాతంగా, సంఘ వివేచిక పరచి తర్వాత ఈ అంశాన్ని వివిధ దృక్పథాల నుంచి పరిశీలించిన తర్వాత తగిన చర్య తీసుకొనగలమన్నారు.

కొన్ని చేనేత సహకార సంఘాల పరిస్థితి నేటి నిర్వహణలో వున్న బలహీనతలను, లోపాలను పరిశీలించడానికి,నేటి నిర్వహణను మెరుగు పరచడానికి తీసుకొనదగిన చర్యలను సూచించడానికి వాస్తవాల పరిశీలిక సంఘాన్ని నియమించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

రిపైరీ అంటున్న ఒక హైకోర్టు జడ్జీ, ప్రసిద్ధ ఆర్థిక వేత్తలను కూడా ఈ సంఘంలో నియమిస్తారనీ, త్వరలోనే ఇందుకు సంబంధించిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనగలదనీ అన్నారు.

ఓటింగు వయస్సు తగ్గింపునకు

ఆంధ్ర యువజన కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, జూలై 20: వయోజన వోటింగ్ వయస్సును 21 నుంచి 18కి తగ్గించాలని ఆంధ్ర యువజన కాంగ్రెసు కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ కొండా సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ డి. రాధాకృష్ణ (ఒంగోలు) మాట్లాడుతూ యితర పార్టీలతో చేరడంవల్ల కాంగ్రెసుకు మేలు కంటే కీడు ఎక్కువని చెప్పారు. 1972 ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని యితర పార్టీలతో చేతులు కలుపడం మంచిది కాదన్నారు.

శ్రీ కృష్ణార్జున రెడ్డి (గుంటూరు) మాట్లాడుతూ బూటకపు నాయకులను, కార్యదర్శులను విమర్శించి ఆటువంటివారికి సంస్థలో స్థానం ఉండరాదన్నారు.

శ్రీ డి. రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య శక్తులను బలపరచడానికి యువకులు త్యాగాలు చేయాలని కేవలం ప్రభుత్వాన్ని విమర్శించి ప్రజలను తృప్తిపరచలేమన్నారు.

సభాధ్యక్షుడు ప్రతిపాదించిన యీ క్రింది తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

నేటి భారత దేశ రాజకీయ అవసరాలకు అనుగుణంగాను ప్రజాస్వామిక వ్యవస్థ సుస్థిరతకు దోహదకారిగా ఉండటమే వయోజన వయస్సును 21 నుండి 18 కి తగ్గించ ఎంతోందిగా తీర్మానించదమైనది.

అఖిల భారత యువజన కాంగ్రెసు రూపొందించిన ఆయిదు అంశాల విజ్ఞాపనపై రెండు లక్షల సంతకాలు సేకరించడానికి ఆ మహా వినతి పత్రాన్ని అఖిలభారత యువజన కాంగ్రెసు ద్వారా లోక్‌సభ సభాపతికి వచ్చే పార్లమెంటు సమావేశంలో సమర్పించడానికి తీర్మానిస్తూ ఆంధ్ర యువజన కాంగ్రెసు కార్యకర్తలందరు యీ సంతకాల సేకరణ ముమ్మరంగా చేబట్టాలని కోరడమైంది.

యు.పి. మంతివర్గ విస్తరణ:కొత్తకాంగ్రెస్ వర్గాల ఆందోళన

త్రిపాఠీ ఢిల్లీ ప్రయాణం

లక్నో, జూలై 20 : ఉత్తరప్రదేశ్‌లో కొత్తకాంగ్రెసును సంప్రదించకుండానే ముఖ్యమంత్రి చరన్‌సింగ్ నిన్న మంత్రుల శాఖల మార్పులు చేశారని కొత్త కాంగ్రెసు రాష్ట్ర నాయకులు కమలాపతి త్రిపాఠీ కేంద్ర నాయకులకు తెలియ చేయటానికి నిన్ననే ఢిల్లీకి వయనమైనారు.

శ్రీ చరన్‌సింగ్ చర్యవల్ల కొత్తకాంగ్రెసు రాష్ట్ర వర్గాలలో వచ్చిన అభిప్రాయాలను ఆయన కేంద్ర నాయకులకు వివరించ గలరని తెలుస్తోంది.

అంతకు పూర్వం శ్రీ త్రిపాఠీ రాష్ట్ర బి. కె. డి. తాత్కాలిక అధ్యక్షుడు అయిన శ్రీ జైరామ్ వర్మతో 90 నిమిషాలు మాట్లాడారు. శ్రీ జైరామ్‌శర్మ నిన్న క్యాబినెట్‌హోదా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన చెరకు అభివృద్ధి శాఖను నిర్వహిస్తారు.

అయితే త్రిపాఠీ, జైరాం వర్మల చర్చల అనంతరం బి. కె. డి. నాయకులు తాము కొత్త కాంగ్రెసు, బి. కె. డి. పార్టీ విలీనానికి సంబంధించి చర్చించాము అన్నారు.

కొత్త కాంగ్రెసు వర్గాలలో తలఎత్తిన ఒక ఆపార్థాన్ని కూడా తొలగించే ప్రయత్నం జరిగింది అని వారు చెప్పారు.

కొత్త కాంగ్రెసు నాయకులు శ్రీ కమలాపతి త్రిపాఠి విలేఖరుల ప్రశ్నలకు జవాబు చెపుతూ శ్రీ చరన్‌సింగ్ మంత్రుల శాఖలు మార్చే ముందు తనతో సంప్రదించ లేదు అన్నారు.

బి. కె. డి. నాయకులతో తాము విలీనం విషయంపై చర్చించాము అన్నారు. అయితే 'విలీనం' జరిగే ముందుకు ఫలానా తేదీ అని ఏదీ నిర్ణయించటం జరుగలేదు అన్నారు.

కేంద్ర నాయకులతో తాము చాలా విషయాలు మాట్లాడాలి ఉదాహరణకు పంచదార సరిక్రమ జాతీయం చేసే ప్రశ్న, పార్టీ విషయాలు, రాజకీయ పరిస్థితులు, బి. కె. డి.తో కలియడం మున్నగు అంశాలున్నాయని ఆయన అన్నారు.

ఘోరంగా జరిగిన లాటిన్‌అమెరికా గురించి న్యాయ దర్యాప్తు జరిపించాలని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కైకరాషనుడ్డీన్ ఒక ప్రకటనలో కోరారు.

విశాఖ లో ఉక్కు ఫ్యాక్టరీ

హైదరాబాద్‌లో దత్ కమిటీ సమాలోచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20 : కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాల స్థల నిర్ణయానికి నియమించిన నిపుణుల సంఘం శ్రీ ఆర్. సి. దత్ అధ్యక్షతన నేడు ఆనంద నిలయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపన, అందుకు సంబంధించిన ఏర్పాట్లను గురించి వీరు సమాలోచనలు జరిపారు.

అంతకుముందు ఈ బృందం సచివాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. రాజా, ఇతర ప్రభుత్వోద్యోగులను కలుసుకుని చర్చలు జరిపారు.

విశాఖపట్నంలో స్థాపించే ఉక్కు కర్మాగారం పదిహేను లక్షల టన్నులనుంచి ఇరవై లక్షల టన్నుల వరకు ఉక్కును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ బృందంవారు ఇక్కడనుంచి నేడు హైస్పీడు వెళ్లారు.

మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వారికి ఆనందనిలయంలో విందు చేశారు.

ఇరిగేషన్ కమిషన్ శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ ఆధ్యక్షతన నేటి సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని సమాలోచనలు చేశారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం ఇచ్చిన విందుకు ఈ సంఘం కూడా హాజరయ్యారు.

యు.పి. మంతివర్గ విస్తరణ:కొత్తకాంగ్రెస్ వర్గాల ఆందోళన

త్రిపాఠీ ఢిల్లీ ప్రయాణం

లక్నో, జూలై 20 : ఉత్తరప్రదేశ్‌లో కొత్తకాంగ్రెసును సంప్రదించకుండానే ముఖ్యమంత్రి చరన్‌సింగ్ నిన్న మంత్రుల శాఖల మార్పులు చేశారని కొత్త కాంగ్రెసు రాష్ట్ర నాయకులు కమలాపతి త్రిపాఠీ కేంద్ర నాయకులకు తెలియ చేయటానికి నిన్ననే ఢిల్లీకి వయనమైనారు.

శ్రీ చరన్‌సింగ్ చర్యవల్ల కొత్తకాంగ్రెసు రాష్ట్ర వర్గాలలో వచ్చిన అభిప్రాయాలను ఆయన కేంద్ర నాయకులకు వివరించ గలరని తెలుస్తోంది.

అంతకు పూర్వం శ్రీ త్రిపాఠీ రాష్ట్ర బి. కె. డి. తాత్కాలిక అధ్యక్షుడు అయిన శ్రీ జైరామ్ వర్మతో 90 నిమిషాలు మాట్లాడారు. శ్రీ జైరామ్‌శర్మ నిన్న క్యాబినెట్‌హోదా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన

శాసనమండలికి 13 మంది పోటీ

శాసనసభ నియోజకవర్గంనుంచి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20 : శాసన మండలికి శాసనసభ నుండి ఏర్పడిన పది ఖాళీలకు పదమూడు మంది పోటీ చేస్తున్నారు.

ఉపసంహరణకు నేడు గడువు తీరిపోవడంతో అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన పదహారు మందిలో ముగ్గురు ఉపసంహరించుకున్నారు.

ఉపసంహరించుకున్న వారి పేర్లు :—

శ్రీ కంచెర్ల రాధాకృష్ణారెడ్డి, శ్రీమతి శాంతాబాయ్, మేయర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ. ఈ ముగ్గురు తెలంగాణా ప్రజా సమితికి చెందినవారే. అయితే తెలంగాణా ప్రజాసమితి పక్షాన శ్రీ టి. గోవిందసింగ్, శ్రీ కె. రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నవారిలో ఉన్నారు. వ్యవస్థా కాంగ్రెసు పక్షాన శ్రీ ఎ. చిదంబరరెడ్డి శ్రీ మేడా సుబ్బయ్యలు పోటీ చేస్తున్నారు.

కొత్త కాంగ్రెసు పక్షాన శ్రీ శీలం సిద్ధారెడ్డి, శ్రీ టి. రామమూర్తి, శ్రీ కె. నందారెడ్డి, శ్రీమతి వి. కమలకుమారి, శ్రీమతి జె. రాజమణిదేవి.

స్వతంత్ర పార్టీ పక్షాన శ్రీ వి. రాజగోపాల నాయుడు, కమ్యూనిస్టు పక్షాన శ్రీ కె. ఎల్. మహేంద్ర పోటీ చేస్తున్నారు. శ్రీ బి. గోపాల కృష్ణయ్య, శ్రీ బి. వి. సుబ్బరాజు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు.

వ్యవస్థా కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎ. చిదంబరరెడ్డిని వ్యవస్థా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

పదమూడు మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఎన్నికోద్యోగి శాసనసభ సమాయ కార్యదర్శి శ్రీ పి. రంగారావు ప్రకటించారు. ఎన్నిక 27 వ తేదీన జరుగుతోంది.

——— o:o———

పంజాబ్ కళాశాలల రిట్‌ను పింకోరుచే తాత్కాలికంగా ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూలై 20 : పంజాబ్ యూనివర్శిటీకి చెందిన 46 కళాశాలలను కొత్తగా ఏర్పాటుచేసిన గురునానక్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా బదిలీచేసే పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వుపై లేగడయిచ్చిన తాత్కాలిక స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు నేడు ఉపసంహరించింది.

జలంధర్‌లోని డి.ఎ.వి. కళాశాలతో సహా 13 కళాశాలల రిట్ పిటిషన్‌లను సుప్రీం కోర్టు ఆగస్టు 3వ తేదీన విచారణచేస్తుంది. ఆ రిట్ పిటిషనులో గురునానక్ యూనివర్శిటీ చట్టాన్ని, దానిక్రింద జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేశారు.

తాత్కాలిక స్టే ఉత్తర్వు ఉపసంహరిస్తూ నేటి ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. హిదయతుల్లా అధ్యక్షతలోని రాజ్యాంగ ధర్మాసనం—కాన్‌స్టిట్యూషన్ బెంచి— జారీ చేసింది.

విశాఖ పోర్టు హార్బర్‌కు, బెలదిళ్లకు జపాన్ తోడ్పాటు

70 లక్షల డాలర్లు బుణం మంజూరు

టోక్యో, జూలై 20 : విశాఖపట్టణంలో అవుటర్ హార్బర్ నిర్మాణం కోసం, బైలదిళ్ల ఇనుప ఖనిజం గనుల అభివృద్ధికోసం జపాన్ ఎగుమతి దిగుమతి బ్యాంకు నేడు 70 లక్షల డాలర్ల బుణాన్ని లాంఛనప్రాయంగా మంజూరు చేసింది. ఈ బుణాన్ని 18 సంవత్సరాలలో తీర్చుకొనవలసి ఉంటుంది.

జపాన్‌లోని భారత రాయబారి శ్రీ విన్ సెంట్ హెచ్. కోయల్‌హో, బ్యాంకు అధ్యక్షుడు శ్రీ టడపే ఇషిడా బుణ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ బుణంపై 5 నూరు శాతం వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. మొదటి పదు సంవత్సరాలు వాయిదా మొత్తం చెల్లించ నవసరంలేదు.

భారత దేశానికి జపాన్ ప్రాజెక్టు బుణం లాత్కాలికంగా నిర్వహిస్తే నాలుగు సంవత్సరాలు అయింది: ఇప్పుడు ఆ పరవతి విశాఖపట్టణం అవుటర్ హార్బర్ ప్రాజెక్టుతో పునఃప్రారంభం కావడంతో ఈ ప్రాజెక్టు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది.

గత సంవత్సరం ఉభయ దేశాల ప్రధాన మంత్రులు టోక్యోలో జారీ చేసిన సమిష్టి ప్రకటనలో ఈ ప్రాజెక్టును ప్రత్యేకించి పేర్కొన్నారు.

విశాఖపట్టణం అవుటర్ హార్బర్ ప్రాజెక్టుకు జపాన్ సహాయం బహుస్వల్పం. నేటి బుణ ఒప్పందం క్రింద ఆది కొన్ని భారీ నిర్మాణ యంత్రాల సరఫరాకు పరిమితం అవుతుంది.

శ్రీహరికోట నుంచి ఉపగ్రహ ప్రయోగం

మూడున్నర సంవత్సరాలలో సంభవం

న్యూఢిల్లీ, జూలై 20 : భారతదేశం సొంత కృత్రిమ ఉపగ్రహం ప్రయోగించటానికి ఎంతో మూడున్నర సంవత్సరాలు పడుతుంది. తొలి ఉపగ్రహాన్ని భారత్ ఆంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా శ్రీహరి కోట నుంచే ప్రయోగిస్తుంది.

ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి [illegible] ప్రస్తుతం తుంబా పరిశోధనాగారంలో తయారవుతున్నది.

భారత్ ప్రయోగించే యీ కృత్రిమ ఉపగ్రహం ఫుట్‌బాల్ (కాలిబంతి) అంత వుంటుంది. దీనిని 4 అంచెల రాకెట్‌తో ప్రయోగించుతారు.

ఉపగ్రహ ప్రయోగానికి వుపయోగించే వాహనం యొక్క మొదట దశ రాకెట్ ప్రయోగం శనివారంతెల్లవారు జామున తుంబా కేంద్రాన్ని సందర్శించిన విశేష రాష్ట్ర బృందం యిటీవల చూశారు.

డా. విక్రమ్‌భాయి అంతరిక్ష కార్యక్రమాల శాఖ ప్రధాన కార్యదర్శి . ఆయన యీ రాకెట్ వాహనం ప్రయోగాత్మకదశలో వున్నదని, త్వరలోనే యీ మొదట అంచె ప్రయోగాలు చేస్తామని చెప్పారు. శ్రీహరికోటవద్దగల శ్రేణి నుంచి ఈ రాకెట్‌లను ప్రయోగించి వాటి వుపయోగాన్ని చూడటం జరుగుతుంది. అయితే శ్రీహరి కోట పరిశోధనా కేంద్రం దీనికు యీ ఏడాది అంతానికి కాని రాదు.

శ్రీహరికోటలో పెద్ద ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సారాభాయ్ చెప్పారు. అండమాన్ నికోబార్ దీవులలో వుపగ్రహాల జాడ కనుగొనే వాటినుంచి సంకేతాలను అందుకునే కేంద్రాలను నెలకొల్పుతామని అని కూడా విక్రం సారాభాయ్ చెప్పారు.

శ్రీహరికోటలో అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో వుండదగు అన్ని ప్రయోగ కేంద్రాలు, పరికరాలు, సాధన సంపత్తి ఏర్పాటు చేయడం దశలవారీగా జరుగుతుంది.

తుంబా కేంద్రం యింతవరకు 200 రాకెట్‌లను ప్రయోగించింది. అయితే అవి చాలా చిన్నవి. పూర్తిగా భారత్‌లో తయారైన సెంటీరీ రాకెట్‌ను రోహిణి—75 అభిక్షేపరుతో 1967లోనే ప్రయోగించటం జరిగింది.

పంజాబ్ కళాశాలల రిట్‌ను పింకోరుచే తాత్కాలికంగా ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూలై 20 : పంజాబ్ యూనివర్శిటీకి చెందిన 46 కళాశాలలను కొత్తగా ఏర్పాటుచేసిన గురునానక్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా బదిలీచేసే పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వుపై లేగడయిచ్చిన తాత్కాలిక స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు నేడు ఉపసంహరించింది.

జలంధర్‌లోని డి.ఎ.వి. కళాశాలతో సహా 13 కళాశాలల రిట్ పిటిషన్‌లను సుప్రీం కోర్టు ఆగస్టు 3వ తేదీన విచారణచేస్తుంది. ఆ రిట్ పిటిషనులో గురునానక్ యూనివర్శిటీ చట్టాన్ని, దానిక్రింద జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేశారు.

తాత్కాలిక స్టే ఉత్తర్వు ఉపసంహరిస్తూ నేటి ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. హిదయతుల్లా అధ్యక్షతలోని రాజ్యాంగ ధర్మాసనం—కాన్‌స్టిట్యూషన్ బెంచి— జారీ చేసింది.

శాసన మండలి సీటుకు తెలంగాణా ఫ్రంట్ పోటీ లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20 : తెలంగాణా ఐక్యసంఘటనవారు, ఇప్పుడున్న పరిస్థితిలో శాసనసభనుంచి శాసనమండలికి జరిగే ఎన్నికలో తమ అభ్యర్థిని ఎవ్వరినీ అధికారికంగా పోటీ పెట్టడం లేదని ఐక్య సంఘటన అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు నేడు ప్రకటించారు.

——o:o——

కోయంబత్తూరు, జూలై 20: బంగారం కంట్రోలు ఉత్తర్వు కారణంగా సంభవించిన "ఎనిస్టా"నికి మూడు వేల రూపాయలు పరిహార చెల్లించాలని కోరుతూ, రెండువేల మందికిపైగ స్వర్ణకారులు యిక్కడి సెంట్రల్ ఎక్సైజు ఆఫీసుముందు నిరశన దీక్ష జరిపారు.

ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం

కటక్‌లో

కటక్, జూలై 20: కటక్ రైల్వేస్టేషను ప్లాటుఫారం పై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దిష్టి బొమ్మను గత రాత్రి అఖిల ఒరిస్సా జాబక్రతంత్రాల సమితి సభ్యులు తగులబెట్టారు. చతుర్థ ప్రణాళికా కాలంలో ఒరిస్సాలో రెండవ ఉక్కు కర్మాగారం నెలకొల్పుతామని యీ చర్య గావించారు.

పట్టణ వీధుల వెంట ప్రధాని దిష్టి బొమ్మను ఊరేగించారు. పోలీసులు రైల్వే స్టేషనుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పార్టీపరమైన ప్రతిపక్ష ప్రభుత్వానికిమద్దతు

బెంగుళూరు సభలో ప్రధాని ఉపన్యాసం

బెంగుళూరు, జూలై 20 :

రాష్ట్ర ప్రభుత్వాల "స్వరూప స్వభావాలు, విధానం ఎలా ఉన్నప్పటికీ, వాటిలో కొన్ని మన్నుగట్టిగా వ్యతిరేకిస్తున్నప్పటికీ," ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఇస్తూనే వుంటామని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడి పునరుద్ఘాటించారు.

తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ విస్తృతిక దృష్టితో సమస్యలను పరిశీలించి, న్యాయ సమ్మతమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని, అయితే "మనలు పరిమితంగా ఉన్నప్పుడు ప్రతివారికీ అన్యాయం చేయక తప్పదా"నికూడా ఆమె ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ (కొత్త) కార్యాలయంలో జరిగిన ఒక పెద్ద సమావేశంలో వివరించినట్లు అన్నారు.

ఈ ఉదయం హారంలోని కొన్ని ప్రాంతాలలో శ్రీమతి గాంధిని ఉరేగింపుగా తీసుకు వెళ్లారు. ఆ కారణంచేత సమావేశానికి ఆమె అరగంట ఆలస్యంగా వచ్చారు.

కాంగ్రెస్ కార్యాలయ ప్రాంతం శోభాయమానంగా అలంకరించబడింది. ప్రధానమంత్రికి జనం బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు.

లాంఛనప్రాయంగా జరిగే స్వాగతోపన్యాసం కోసం వేచిఉండక, శ్రీమతి గాంధి మైక్ వద్దకువచ్చి మైసూరులోని తమపార్టీ వారికి ఒక ప్రత్యేక సందేశం ఇవ్వదలచామన్నారు. దేశం ఇప్పుడు సంధికాలంలో ఉన్నదనీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గణనీయమైన ప్రగతిని సాధించినప్పటికీ, ఇంతవరకు మన వ్యక్తి కేవలం స్పృశించడం మాత్రమే జరిగిందనీ ఆమె అన్నారు.

"మన పార్టీ సభలలోనూ, సమావేశాలలోనూ ప్రజలకు మనం పెట్టిన వాగ్దానాలను మన పార్టీ తరఫున నెరవేర్చలేక పోయిందన్న విషయం కూడా మనం తెలుసుకోవాలి. ప్రజలు మనపట్ల కోల్పోతున్నారు. శీఘ్రగతిలో మార్పులు జరగాలని వారు కోరుతున్నారు." అని శ్రీమతి గాంధి తెల్పుతూ, ఆ మార్పులను క్రమపద్ధతిలో తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రజలకు వివరించవలసిందిగా తమ పార్టీ సభ్యులను కోరారు.

ప్రపంచం చాలా త్వరగా మారిపోతున్నదనీ, ప్రజల ఆమోదంతో అవసరమైన మార్పులు తీసుకు రాకపోయినట్లయితే మనం తుడిచి పెట్టుకు పోయే ప్రమాదం ఉన్నదని ఆమె హెచ్చరిక చేశారు. ఈ మార్పులు రాజకీయ, ఆర్థిక వ్యవస్థలోనే కాక, మన దైనందిన జీవితంలో అనేక విషయాలకు సంబంధించి జరుగవలసి ఉన్నాయని ఆమె వివరించారు.

వక్రలైట్లు సృష్టిస్తున్న సమస్యలను ప్రస్తావించి, వారిలోకొందరు విదేశాల నుంచి, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి ఉత్తేజం పొందుతున్నప్పటికీ, శీఘ్రంగా మార్పులు కోరుతున్న యువకులు వారిలో చాలా మంచి ఉన్నారనీ, వాటిని సాధించడానికి మన పద్ధతులు చాలా మందకొడిగా ఉన్నాయని వారు భావిస్తున్నారనీ శ్రీమతి గాంధి అన్నారు.

ఈ మార్పులను తీసుకు రావడానికి కాంగ్రెసు తోడ్పడుతుందని మనం ఎంతో యువకులకు నిరూపించాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు తొలగించబడేట్లు మనాలి అనేలాగు తమ పార్టీ కార్యకర్తలను ఉద్బోధించారు దారిద్ర్యాన్ని సమాయోచితంగా నిర్మూలించే విలువేదో వారికి (ఎక్కువైట్లకు) తెలిసినప్పటికీ మనం సరియైన మార్గంలో వెడుతున్నామన్న సూచన కనిపించాలని వారు కోరుతున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

చేసిన వాగ్దానాలను తమపార్టీ అమలులో పెట్టాలనీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉత్పత్తిని, ఉద్యోగాలనీ సృష్టించేందుకు ప్రయత్నాలనీ శ్రీమతి గాంధి అన్నారు.

ప్రధాని సలహా

సుమారు 30 మంది కాంగ్రెసు (కొత్త) శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ ఉదయం రాజభవన్‌లో ప్రధాని సలహా శ్రీమతి ఇందిరాగాంధినిలబసుకుని,రాష్ట్ర రాజకీయ సమస్యలను, పార్టీకి సంబంధించిన సమస్యలను వివరించారు

బహిరంగ ఉపన్యాసాలలో ఎవరూ వద్దనీ, న్యాయమైన లక్ష్యాల కోసం పొందాలనంతో పోరాటం సాగించాలనీ శ్రీమతి గాంధి వారికి సలహా ఇచ్చారు.

జాతీయ ప్రజాస్వామిక ఫ్రంటుపై రాజకీయ తీర్మానం

స్వతంత్రపార్టీ సమావేశంలో రాజాజీ ప్రతిపాదించే సూచన

ఎర్రాము, జూలై 20: ఇక్కడ రేపు జరగనున్న స్వతంత్ర పార్టీ సర్వ సభ్య సమావేశంలో జాతీయ ప్రజాస్వామిక సంఘటనపై రాజకీయతీర్మానమును పార్టీవ్యవస్థాపక నాయకులు శ్రీ సి.రాజగోపాలాచారి ప్రతిపాదించగలరని తెలుస్తోంది.

ఈ విషయం స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఎం.ఆర్. మసానీ ద్వారా తెలియ వచ్చింది.

రాజాజీ అత్యవసరంగా కబురు చేయటంలో శ్రీ మసానీ ఇక్కడకు వచ్చారు. నిన్న రాజాజీతో ఆయన సమావేశంజరిపారు.

రాజకీయ తీర్మానం వివరాలు గానీ, దొరణి గానీ, వెల్లడి కాక పోయినా, రాజాజీ సంస్థా కాంగ్రెసు చేసిన ప్రతిపాదన పట్ల ప్రజాస్వామ్యమును కాపాడాలని శ్రీ కామరాజ ఇచ్చిన పిలుపు గురించి పార్టీ వారు ప్రకటించి వుండటంతో రాజకీయ పరిశీలకులు యీ తీర్మానానికి అధిక ప్రాధాన్యం యిస్తున్నారు.

పార్టీ పార్లమెంటరీ బోర్డు, జాతీయ కార్యవర్గం నేడు జరిపే సమావేశంలో తీర్మానానికి తుది రూపం వెల్లడి కాగల అవకాశం వుంది.

నిన్న మధ్యాహ్నం శ్రీ మసానీ కల్కీ గార్డెన్స్‌లో జరిగిన విందు సందర్భంగా శ్రీ కామరాజ, శ్రీ ఎస్. నిజలింగప్ప, ఆచార్య జె. బి. కృపలానీలతో సమావేశం అయినారు.

ఈ సమావేశానికి రాజకీయ పరిశీలకులు హెచ్చు ప్రాధాన్యం యిస్తున్నారు.

ప్రస్తుత దేశ పరిస్థితిని వారు చర్చించారు. ఏ రీతిగా వారు సహకరించి కృషి చేయాలన్నదీ చర్చ జరిపారు.

మొట్ట మొదటి సారిగా స్వతంత్రపార్టీ సర్వసభ్య సమావేశంలో రాజకీయ తీర్మానం చర్చించేటప్పుడు పత్రికల వారిని అనుమతించటం జరుగుతుందని శ్రీ మసానీ తెలియజేశారు.

ఇతర అంశాలన్నీ రహస్యంగా చర్చించబడతవని కూడా ఆయన చెప్పారు.

బీహార్ లో వరదలు

వేలాది ప్రజల నిరాశ్రయం

పాట్నా, జూలై 20: బీహార్‌లోని కోసినదికి కరకట్టకు వరద వచ్చింది. నదీ లోపలి ప్రాంతాలు నివసిస్తున్న రెండు లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరికచేసింది. 300 గ్రామాలు ఖాళీ చేయవలసిందిగా రేడియో ద్వారా హెచ్చరించారు.

సెకండరీ విద్యా సంస్థల పరీ

ట్రాన్ సిస్టర్

కో ఆపరేటివ్ పద్ధతిపై కేవలం రు. 20/— లకే నేషనల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్‌సిస్టర్ లభించగలదు. నేడే ప్రయత్నించండి. Rolex India (AP-20) P B 1574 Delhi-6

వ్యాపార అవకాశములు

మంచి అవకాశములు : పర్యుషాపులకు (పింటింగ్ ప్రెస్‌నకు, కొయ్య పని (రంపపు మిల్లుల) యంత్రములకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వపథకముల ద్వారా మరియు ఇతరుల ద్వారా బుణములు ఏర్పాటుచేయబడును.

MODI AGENCY, 28/F/8, పోస్టు బాక్స్ నెం. 1, మద్రాస్—1 వారికి వ్రాయగోరదమైనది

ప్రకటన

రైతు సోదరులకు

మా వద్ద అన్నిరకముల ట్రాక్టర్లకు కావలసిన వ్యవసాయ పరికరములు విదేశీ (Imported) 2—3 నాగళ్ళు మరియు దిన్కుస్సులు నాణ్యమైనవి వరసమైన ధరలకు లభించును. వివరములకు : భారత్ మెకానికల్ వర్క్స్, పోస్ నెం: 6261, హనుమాన్‌పేట, విజయవాడ—3.

దక్షిణ రైల్వే

వేలము నోటీసు

150 క్వింటాళ్ళు బరువు గలిగియుండి టూన్న 52 కలవదుంగలుగల ఒక కన్‌సైన్‌మెంటు కల్లాయి నుండి నెం. 1 ఆర్‌ఆర్ 851606 ఇన్ వాలన్ క్రింద బుక్కు కాబడి, తిరుపతి టౌన్ రైల్వేస్టేషన్‌నందు తేది 7—1—70 మరియు 10—1—70 లో అందుకొనగడినది. అదిమొదలు యీ కన్‌సైన్‌మెంటును, కన్‌సైనార్‌గాని లేక ఎండార్సుడ్ కన్‌సైనీగాని యిరువురిలోఒక్కరైనా, తిరుగు రశీదుగల యెవ్వి రిజిస్టర్డ్ నోటీసులు పంపినా, డెలివరీ తీసికోనందున అని యింతవరకు తిరుపతి టౌన్ రైల్వే స్టేషన్‌నందు వుంటున్నందున వారిని తిరుపతి టౌన్ రైల్వే గూడ్సు షెడ్‌నందు తేది 10 ఆగస్టు 1970 వాడు ఉ॥ 11 గంటలకు డివిజనల్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్, మీట్ రోగేజి, రేటిగుంట వారిచే బహిరంగముగా వేలం చేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు, తేది 17—7—70, గుంతకల్లు.

భారత పభుత్వము

అణుశక్తి శాఖ

మద్రాసు అణుశక్తిశాఖ

Ad No. 3/70ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు నిర్ణీత ఫారములో 20ఆగస్టు 1970 వరకు దరకాస్తులు కోరబడుచున్నవి.

1. గ్రాడ్యుయేట్ 'ఎ' (మెకానికల్)

జీతం : రు. 210—10—290—15—320—ఇబి—425 (రెగ్యులర్ ఎస్టాబ్లిష్‌మెంటు) కనీస విద్యార్హతలు, అనుభవము: (ఇన్జనీరింగ్ (మెకానికల్)లో డిప్లొమా లేదా డిగ్రీ కోర్సు) మరియు మూడు సంవత్సరముల అనుభవము. అనుభవము:— మెకానికల్ (ప్రక్రియలకు సంబంధించిన డ్రాఫ్టింగ్ వర్క్, పెయింగ్ మరియు ఎక్విప్‌మెంటు సంపుపెట్టు, కంప్రెషర్స్ రిఫ్రిజిరేషన్ ప్లాంటు, ఇటలేషన్, పెంటిలేషన్ పిస్టన్స్ వగైరాలకు రేఅవుట్ తయారు చేయడం మొదలగు డిజన్లయందు తగినంత అనుభవము వున్నవారికి ప్రాధాన్యత చూపబడును.

2. టెక్నీషియన్ (మెకానికల్)

జీతం : రు. 150—5—175—6—205—ఇబి—7—240 (వర్క్స్ స్టాండర్డ్ ఎస్టాబ్లిష్‌మెంటు) కనీస విద్యార్హతలు, అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. మరియు ఇంటర్మీడియెట్ (డ్రాయింగ్ సర్టిఫికేట్, రెండు సమీపత్సరములు అనుభవము. అనుభవము: రేఅవుట్ షాప్స్, ఎక్విప్‌మెంటు, పైపింగ్ ఎంటి మెకానికల్ ఇంజినీరింగ్‌కు సంబంధించిన ప్రాసెసింగ్ పనులలో అనుభవము మరియు ఎక్విప్‌మెంటు యొక్క మెకానికల్ వివరములు తెలిసియుండువలెను. ప్రక్చరల్ స్టీల్ డ్రాయింగు లందు అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత చూపబడును.

తగిన అర్హతలు గల మాజీ సైనికులు షెడ్యూల్డ్ కులములు/తెగలకు చెందిన అభ్యర్థులు అభ్యర్థించినచో వారికి కేటాయించవలసిన పరిమితి మేరకు, వారికి రిజర్వు చేసి వారు నియమించబడుదురు. సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తులు లకపుంట్టు ఆఫీసర్, మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు వారి పేర్న డ్రా చేయబడి రు. 2/ లు విలువగల క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరును (షెడ్యూలు కులములు/ తెగల అభ్యర్థులకు 0—50 పైసలు) పంపవలెను. ఈ డబ్బును తిరిగిఇవ్వరు.

దరకాస్తు ఫారములు, ఇతర వివరములు డిప్యూటీ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్, మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు, కల్పాక్కం, చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు వారి నుండి పొందవచ్చును. ఫారములు కొరకు పోస్టులో పంపే అభ్యర్థనలకు స్వంత చిరునామా వ్రాసి, 0—35 పైసల స్టాంపులు అంటించిన (23 సెం.మీ × 10 సెం.మీ.)కవరును జతపర్చి పంపవలెను. కవరు మీద ప్రకటన నెంబరు, దరకాస్తు చేస్తున్న ఉద్యోగము పేరు వ్రాయవలెను. దరకాస్తులకు అభ్యర్థనలను పోస్టు ద్వారానే పంపవలెను. ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు టి. ఎ. ఇవ్వబడదు. davp 645(83)70

ఈ నెలాఖరున ఐ.ఎన్.పి మంత్రి ఉపసంహరణ

కేరళ ఐ.ఎన్.పి నిర్ణయం

త్రివేంద్రం, జులై 20 : కేరళ అధికార ఐక్యసంఘటనలో భాగస్వామిగా ఉన్న ఇండియన్ నేషనల్ పార్టీ (ఐ.ఎన్.పి.) రాష్ట్ర సమితి నేడిక్కడ సమావేశమై, మంత్రి వర్గంలో సభ్యుడుగా ఉన్న తమ పార్టీ మంత్రి శ్రీ ఒ. కొరాన్‌చు ఈ నెల 31 వతేదీన మంత్రివర్గంనుంచి ఉపసంహరించాలని నిశ్చయించింది.

31వ తేదికి లోపుగా అచ్యుతమీనన్ మంత్రివర్గం రాజీనామా చేసినా చేయకపోయినా తమ పార్టీ మంత్రిని ఉపసంహరించుకొనాలని ఐ.ఎన్.పి. తీర్మానించింది.

అయినా ఐక్యసంఘటనలో తమ పార్టీ భాగస్వామిగా కొనసాగాలని తీర్మానించింది.

నేవల్ పాజెక్టు, విశాఖపట్నం.

విశాఖపట్నం, క్రైస్తవిక్ కాంప్లెక్స్ ప్రాంతములో ఉపయోగపుల కొరకు ఫ్లాట్స్ పొందేవన్ నిమిత్తము టెండర్లు జారీ చేసేందుకు తేది 30—7—70 వరకు డైరెక్టర్ జనరల్, నేవల్ ప్రాజెక్టు, విశాఖపట్నం వారు దరకాస్తులను కోరుతున్నారు. అంచనా విలువ రు. 5 లక్షలు. ఇతర వివరములకు 15—7—70 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 681(16)70

శ్రీకాకుళం మునిసిపాలిటీ

ప్రకటన

శ్రీకాకుళం పురపాలక సంఘమునకు బకాయిలు కట్టనందున జప్తు చేయబడిన మూడు కర్ర బల్లీలు మున్సిపల్ ఆఫీసువద్ద 30—7—70 తేదిన సాయంత్రం 4 గంటలకు సెక్రటరీచేసాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము జరుపబడును. సదరు పాటలో పాల్గొనదలచిన వారు బల్లీ 1కి రూ 5/—లు ధరావత్తు చెల్లించి పాటలోపాల్గొనవలెను. పాటనుఅంగీకరించుటకు గాని నిరాకరించుటగాని ఎగ్జిక్యూటివ్ కమిటీ వారికి అధికారము కలదు. పాట భాయపడిన సొమ్మంతా పూర్తి మొత్తము చెల్లించి బల్లీలు తీసుకొనవలెను. పాట సంతృప్తిగా లేనప్పుడు మరియొక తేదీకి వాయిదా వేయబడును.

శ్రీకాకుళం, తేది 16—7—70 } సం) పి. మార్టిన్, సెక్రటరీ.

భారత పభుత్వము

అణుశక్తి శాఖ

Ad: No.10/70 హైదరాబాదువద్ద అణుశక్తి శాఖ, న్యూక్లియర్ కాంప్లెక్స్, పర్చేస్ అండ్ స్టోర్స్‌కు సైంటిఫిక్ అసిస్టెంట్ 'ఎ' ఉద్యోగములకు నిర్ణీత ఫారములో దరకాస్తులు 11 ఆగస్టు 1970 వరకు కోరబడుచున్నవి. జీతం రు. 210—10—290—15—320—ఇబి—15—425. కనీస అర్హతలు, అనుభవము : బాటనీ/హార్టికల్చర్/అగ్రికల్చర్‌నందు గ్రాడ్యుయేట్ మరియు గార్డెనింగ్ పనులకు సంబంధించిన ఏ సైన్సు విభాగములో సైనను అనుభవము లేదా అండర్ గ్రాడ్యుయేట్ 5 యేండ్ల అనుభవము. ఒక డెడ్ కళాత్మకమైన ఉద్యానవనంలో గార్డన్ సూపర్‌వైజరుగా అనుభవము.

తగిన అర్హతలు గల మాజీ సైనికులు, షెడ్యూలు కులములు/తెగలకు చెందినటువంటి అభ్యర్థులు లభించినపుడు అట్టి వారికి నిబంధనల ననుసరించి కేటాయించవలసిన పరిమితికి లోబడి, వారిని సదరు ఉద్యోగములో నియమించెదరు. తాత్కాలికపద్ధతిలో/కేటగిరీల నుండి తగిన అభ్యర్థులు లభించనపుడు ఈ భారీ రిజర్వు చేయనిదిగా పరిగణించెదరు. ఎన్నిక కాబడిన అభ్యర్థి హైదరాబాద్ ప్రాజెక్టు సైటు వద్ద ఉద్యోగములో నియమించబడును. ఇంటర్వ్యూనకు పిలిచినపుడు ఇతర ప్రాంతముల అభ్యర్థులకు తగిన తరగతిలో దానుపాసు రైలు ఛార్జీ చెల్లింపబడును.

సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తులకు రు. 2—00లు విలువగల క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరునుజతపర్చవలెను. దీనిని లకపుంట్టు ఆఫీసరు, న్యూక్లియరీ ప్యూయల్ కాంప్లెక్స్, బొంబాయి వారి పేర్న డ్రా చేయవలెను.

దరకాస్తు ఫారములు, ఇతర వివరములను పోస్టు ద్వారా డిప్యూటీ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్ (ఆర్) బాబా అటామిక్ రీసర్చ్ సెంటర్, సెంట్రల్ కాంప్లెక్స్, నార్త్ సైట్, ట్రాంబె, బొంబాయి—85 వారి నుండి పొందవచ్చును. ఫారములు కొరకు పోస్టు ద్వారా పంపే అభ్యర్థనలతో స్వంత చిరునామా వ్రాసిన, 35 పైసల స్టాంపులు అంటించిన (25 × 10 సెం.మీ) కవరును జతపర్చి, కవరు మీద ప్రకటన నెంబరు, దరకాస్తు చేస్తున్న ఉద్యోగము పేరు వ్రాయవలెను. దరకాస్తు ఫారములకు పోస్టు ద్వారా అభ్యర్థనలు తేది 4 ఆగస్టు 1970న, ఆలోగా డిప్యూటీ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్ (ఆర్) వారికి అందవలెను.

నిర్ణీత తేదీకి తర్వాత దరకాస్తు ఫారముల కొరకు వచ్చే అభ్యర్థనలను మరియు స్వంత చిరునామా వ్రాసి, 0—35 పైసల స్టాంపులు అంటించిన కవరునుజతపర్చనిఅభ్యర్థనలను పరిశీలించరు.

దరకాస్తు ఫారములు, ఇతర వివరములను స్వయంగా అభ్యర్థనపై జనరల్ సెక్షన్, బాబా అటామిక్ రీసర్చ్ సెంటర్, వర్క్స్ యూనిట్ క్లబ్ బిల్డింగ్, చత్రపతి శివాజీ మహారాజ్ మార్గ్, బొంబాయి—1 వారి నుండి కూడా పొందవచ్చును. davp 645(82)70

పభుత్వ రంగంతో బాటుగా ప్రైవేటు రంగం అభివృద్ధి

పరస్పర సహాయదాయకంగా పెరగాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధ

బెంగుళూరు, జులై 20

దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ పెంపొందవలసిందేనని, అవి పరస్పర సహాయదాయకంగా పని చేయాలని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

రంగాలకు మనం ప్రాధాన్యం యివ్వరాదని,మన ప్రాజెక్టు అన్నంటి నుంచీ గరిష్ట ప్రయోజనాలు పొందే మార్గం జూడవలసిన సమయం ఆసన్నమైందని, ఆమె యిక్కడ పైప్లైనూరు వాణిజ్య, పారిశ్రామిక మండలి సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

ప్రభుత్వరంగం సంస్థలను కించపరచడం వల్ల ఎవరికీ ఒనగూడేదేమీ లేదని, ప్రైవేటు రంగంలో కూడా లోపాలున్నవని శ్రీమతి గాంధి అన్నారు.

నష్టదాయకంగా వున్న మిల్లుల సంగతి ప్రస్తావిస్తూ యజమానులు "భారీఏత్తున లాభాలు సంపాదించినప్పటికీ, పరిశ్రమను సక్రమంగా పుంచడం పట్ల శ్రద్ధ వహించలేదు"ని ఆమె విమర్శించారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో వర్తకుల మహత్తర పాత్రను గురించి ప్రస్తావిస్తూ, వారి లాభార్జన దృష్టి, "సాంఘిక న్యాయ" దృష్టితో అనుసంధానం కావాలని ఆమె అన్నారు.

దేశం శత్రురహితమైన రాజకీయ, ఆర్థిక, సాంఘిక విప్లవాలకు లోనవుతున్నదని శ్రీమతి గాంధి చెప్పారు. ఇతర దేశాలలో ఈ విప్లవాలు ఒక దాని తర్వాత ఒకటి రాగా, మన దేశంలో కలిసికట్టుగా జరుగుతున్నాయని ఆమె అన్నారు పరిస్థితి "అత్యంత సంక్లిష్టంగా" వున్నదని ఆమె చెప్పారు.

నిరుద్యోగ సమస్య

వాణిజ్య మండలి తమకు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొనబడిన నిరుద్యోగ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, యావత్ప్రపంచం ఈ సమస్యను ఎదుర్కొంటున్నదని, ఈ సమస్య వల్ల దేశానికి తీవ్ర సమస్యలు ఉత్పన్నం కాగల వీలున్న సంగతిని తాము గుర్తించామని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. మన అభివృద్ధి కార్యక్రమాలను విస్తరింపజేస్తేనే దాని పరిష్కారం సాధ్యమన్నారు.

గ్రామ ప్రాంతాలలో అత్యధికమైన పెక్కు పథకాలు నెలకొల్పామని, కొన్ని వర్తక సంస్థలు కూడా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పథకాలు ప్రారంభించినవని ఆమె తెలిపారు.

బాల విద్యా సంస్థల్లో "ప్రాథమికమైన వైజ్ఞానిక పరికరాలు" "కూడా వుండవని విద్యార్థులు చేసే ఫిర్యాదును ప్రస్తావిస్తూ, అర్హత సహాయం సమకూర్చడం ద్వారా వర్తక సంస్థలు ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించవచ్చునని, ప్రధాని అన్నారు.

మైసూరుకు చాలినన్ని అవకాశాలు యివ్వడం లేదన్న విమర్శను ప్రస్తావిస్తూ, యీ విమర్శలో అంతగా అర్థం లేదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. రాష్ట్రానికి అన్ని విధాలా సహాయపడడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని, ఆమె చెప్పారు. కేంద్రం యిటీవల ఈ రాష్ట్రానికి ఉక్కు ఫ్యాక్టరీ మంజూరు చేసిందని, యితర పథకాలు పరిశీలనలో వున్నాయని ఆమె వివరించారు.

శ్రీమతి గాంధి వెంట కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య మైసూరు (కొత్త కాంగ్రెస్) అడ్‌హాక్ పి. సి. సి. కన్వీనర్ శ్రీ దేవరాజఉర్స్ వున్నారు.

పారిశ్రామిక, వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ సి. జి. రామారావు ప్రధానికి స్వాగతం పలుకుతూ, సమాజం పట్ల తన బాధ్యతలను విధులను నిర్వర్తించడానికి ప్రైవేటురంగం సంసిద్ధంగా వున్నదని పేర్కొన్నారు.

పమ గాభివృద్ధికి యువజనుల కృషి

ప్రధానమంత్రి ఉద్బోధ

బెంగుళూరు, జులై 20 : భావిపౌరులు కాబోతున్న యువజనులు అన్ని విధాలా అభివృద్ధి లోకి రావాలి, వ్యక్తిత్వాన్ని సంపాదించుకొనడమే గాక మంచి పౌరులుగా కూడా వారు తయారు కావాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించారు.

రు 20 లక్షలతో నిర్మించదలచిన ప్రభుత్వ యువజన కేంద్రంభవనానికి ప్రధాన మంత్రి నేడు శంకుస్థాపన చేస్తూ జరిగిన సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి పాల్గొంటున్న అధికారిక కార్యక్రమం ఇది ఒక్కటే.

ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, ప్రభుత్వం నుండి యువజనులు ఏదో కావాలని కోరడమే గాదు, దేశానికి తాము ఇవ్వగలిగిన దేనినో కూడా వారు ఆలోచించడం ముఖ్యం అన్నారు.

శ్రీమతి గాంధి వేదోక్తిని ఉదాహరణగా పేర్కొంటూ, "ఎవరైనా సుఖం కోసం ప్రయత్నిస్తే, అదిఅలా భ్రమ మాత్రమే అవుతుందని, సుఖం అన్నది, తమ కొరకు లాభం చేసుకోవడంలోలేదు, ఇతరుల మంచికోసం ఏదైనా చేస్తూంటే దాంట్లోనే సుఖం ఉంటుంది." అని అన్నారు.

యువకుల ప్రత్యేక సమస్యలను ప్రస్తావించి, "ఇది కేవలం ప్రణాళికలు తయారు చేయడం వల్ల, డబ్బు ఇవ్వడం వల్ల, లేదా గ్రాంటులు చేయడం వల్ల తీరవు. ఇది యువజనులు తమంతటవారే కనిపించి తీసుకొని ప్రజా పాటవాలను ప్రదర్శించి ధైర్యంతో పనిచేయడం ద్వారానే తీరగలదు. పిల్లలారా! మీరు పని చేసి, మీ పొరుగుల బాగును కృషి చెయ్యండి, భావితరాల వారు మిమ్మల్ని ప్రశంసించేటంత బాగా చెయ్యండి" అని పిలుపునిచ్చారు.

మానవ సౌభాగ్యానికి పరస్పరం అన్ని దేశాలు కృషి చేసేలా, ప్రపంచాన్ని మార్చి వేయవలసిన సిద్ధాంతాన్ని విశ్వసించే వారిలో నేను ఒకరిని. మనం జలంగా ఉండి, మన దేశం కోసం మనం కృషిచేసినప్పుడే ఇదిసాధ్యమవుతుంది. అలా కాక పోతే ప్రపంచానికి మనం చేయుగల సహాయం ఏమీ ఉండదు." అన్నారు పారిశ్రామికీకరణవల్ల నీరు, వాతావరణం కలుషితం అవడం గురించి చెబుతూ, ఈ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం యువకుల కర్తవ్యం అన్నారు.

ఎయిర్ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రసంగిస్తూ పెద్ద పట్టణాలలో కాకుండా యువజనుల అభివృద్ధికి, ప్రభుత్వం నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు.

శాసనమండలి కొత్తసభ్యుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జులై 20 : 1970 జులైలో శాసన మండలికి జరిగిన ఎన్నికలలో గెలుపొందిన ఈ దిగువ సభ్యులు, నామినేటెడ్ సభ్యులు రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుని నివాస గృహంలో గురువారం సాయంత్రం 3.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ వై. సి. రంగారెడ్డి (రాయలసీమ తూర్పు పట్టభద్రులు), శ్రీ ఎస్. రామకృష్ణయ్య (రాయలసీమ తూర్పు ఉపాధ్యాయ) డా. దేవరాజు (నామినేటెడ్), శ్రీ ఎం.ఎ. రెడ్డి (నామినేటెడ్) శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (రాయలసీమ పశ్చిమ పట్టభద్రులు).

శ్రీ పిడతల రంగారెడ్డి

హైదరాబాద్, జులై 20 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు 19వ తేదీన కారులో గిద్దలూరునుంచి తిరుమల వెళ్లారు. 20వ తిరుమలనుంచి గిద్దలూరు వచ్చి, 21వ తేదీకి హైదరాబాద్ వస్తారు.

—:o:—

శ్రీ కె. సి. మాడప్ప

హైదరాబాద్, జులై 20: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు— వాణిజ్య శాఖలో స్పెషల్ సెక్రెటరీగా ఉన్న శ్రీ కె.సి. మాడప్పను ఐక్యరాజ్యసమితిసర్వీసుకు అప్పగించారు. ఆయన ఆరబ్ రిపబ్లిక్‌లో జల మార్గాల రవాణా నిపుణులుగా నియమితులు కానున్నారు.

—:o:—

ఒంగోలు కలెక్టరేట్ ఆఫీసరు

హైదరాబాద్, జులై 20 : శ్రీ జి. బాపేశ్వరరావు, శ్రీశైలం ప్రాజెక్టులో ఉంటూ వచ్చిన పే—ఆకౌంటు ఆఫీసరును పెంపు మంచి రాగానే ఒంగోలుజిల్లా కలెక్టరేట్ ఆఫీసరుగా (గుంటూరు హెడ్‌క్వార్టర్స్) నియమించారు.

—:o:—

దినేష్‌సింగ్

హైదరాబాద్, జులై 20 : పరిశ్రమల అభివృద్ధిశాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ బెంగుళూరునుంచి విమానంలో 22 ఉదయం 9.20 గంటలకు ఇక్కడకు వస్తారు. 23వ తేదీ ఉదయం 10.05 గంటలకు ఢిల్లీకి బయలుదేరి వెడతారు. ఆయన రాజభవన్‌లోని అతిథి గృహంలో విడిదిచేస్తారు.

తంతమాగులూరు (బంగోలుజిల్లా) సమితి అధ్యక్షులు శ్రీ చింతా వీరయ్య



మైలవరం (కృష్ణాజిల్లా) సమితి అధ్యక్షులు శ్రీ కోమటి భాస్కరరావు



తెలంగాణా పంచాయతీ సమితుల కొత్త అధ్యక్షులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 20 : తెలంగాణాలో జరిగిన పంచాయితీ సమితి ఎన్నికలలో యీ దిగువ పేర్కొన్నవారు ఆయా సమితులకు పరిపాలన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

ఖమ్మం జిల్లా

ఖమ్మం : రాయల వీరయ్య, గండ్రూరి కేశవరావు.

తిరుమలాయపాలెం : ఆర్. భువన సుందర రెడ్డి, బి. రామయ్య.

మధిర : బనవసాగి మధుసూదనరావు, అబ్బాయి రామారావు.

కల్లూరు : యూనవరపు రంగారెడ్డి, మాదిరాజు సీతారామ చంద్రరావు.

కొత్తగూడెం : చేకూరి కాశయ్య, బయన పల్లి రామయ్య.

అశ్వారావుపేట : కందిమల్ల వెంకట రామారావు అనే బాబు ఉగ్గల వెంకటేశ్వర్లు.

బూర్గంపాడు : జక్కం సీతారామయ్య, వీరముష్టి రామనాథం.

నుదివల్ల : పి. రామచంద్రయ్య, కె. పుల్లయ్య.

వెంకటాపురం : గొంది పాపారావు, కొరిత వెంకటం.

కూనవరం : కురసం తమ్మయ్య, సవలం సీతారామయ్య.

నల్గొండ జిల్లా

నల్గొండ : [illegible]రెడ్డి.

సూర్యాపేట : ఎం. సీతారామారావు, ఎన్. స్వరాజ్యం.

నకిరేకల్ : జె. శ్యాము సుందరరెడ్డి, వై. రామనరసయ్య.

భువనగిరి : కె. నరసింహారెడ్డి, చందా ఉప్పట్ల.

ఆలేరు : వై. రామిరెడ్డి, కె. యాకూబ్ రెడ్డి.

రామన్నపేట : కె. తిరుమలారెడ్డి, మొట్కూరు : కె. తిరుమలరెడ్డి, కె. రామచంద్రారెడ్డి.

మిర్యాలగూడ : సి. సీతారామిరెడ్డి, జి. వెంకటరెడ్డి.

హుజూర్ నగర్ : రమణారెడ్డి.

నేరేడుకొండ : టి. పర్వతరెడ్డి, డి. దామోదరరెడ్డి.

చింతపల్లి : సి. మల్లారెడ్డి, జి. జంగయ్య.

హుజూరాబాద్ : వోంకారం కొనిజేటి జి. వెంకటరెడ్డి.

కోదాడ : వాయిదా పడింది.

హైదరాబాదు జిల్లా

హైదరాబాద్ : బి. సుదర్శనరావు, కె. ఆంజనేయులుశర్మ.

మెడ్చెల్ : కె. వీరారెడ్డి, ఎల్. జగదీశ్వరయ్య.

ఇబ్రహీంపట్నం : ఎన్. అనంతరెడ్డి, ఎ. వెంకట్.

చేవెళ్ల : వాయిదా పడింది.

తాండూరు : వాయిదా పడింది.

పరిగి : కె. జగన్మోహనరెడ్డి, కె. బలరాములు.

వికారాబాద్ : కె. ప్రభాకరరెడ్డి, వీరారెడ్డి.

మహబూబ్‌నగర్ జిల్లా

మహబూబ్‌నగర్ : కె. కృష్ణారెడ్డి, పి. రంగారావు. జడ్చర్ల : రఘునందరరెడ్డి, లక్ష్మీరెడ్డి, షాద్‌నగర్ : అమరనాథరెడ్డి, రామకృష్ణ. కల్వకుర్తి : ఎల్. పాండురంగారెడ్డి, ఆర్. వాసుదేవరావు. అమరాంగల్ : నరహరిరెడ్డి, డి. లింగారెడ్డి, బిజినపల్లి : సుధాకరరెడ్డి, ఎ. సుదర్శన్. నాగర్‌కర్నూలు : జంగారెడ్డి, తిరుపతయ్య, అచ్చంపేట : ఎం. గోపాలరెడ్డి, రంగస్వామి ఎస్. పెద్దముల్లి : జి. కొల్లాపూర్ : ఎన్నికలు జరగలేదు. గద్వాల : డి.కె.సత్యారెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,మక్తల్ :రామచంద్రరావు, బుచంతరెడ్డి. ఆత్మకూరు : కె.కె. రెడ్డి, బి. హనుమంతరెడ్డి, కొడంగల్ : కె. శ్రీనివాసరెడ్డి, నాగభూషణరావు. వనపర్తి : ముకుందరెడ్డి, వెంకటరెడ్డి.

వరంగల్ జిల్లా

ఘనపూరం : పి. విజయపాల్‌రెడ్డి, వి. రాఘవరెడ్డి. వర్ధన్నపేట : టి. అప్పారావు, వాసుదేవరెడ్డి. హనుమకొండ : ఎస్. సత్యనారాయణ, ఎం. జనార్దనరెడ్డి, జనగామ: డి. శ్రీరామరెడ్డి, జగన్‌రెడ్డి. పరకాల : ఎం. నరసింహారెడ్డి, జి. ఇంద్రసేనారెడ్డి, చిట్యాల : బి. జనార్దనరెడ్డి, సర్దోత్తమరెడ్డి, పెద్దపల్లి : ఆర్. వీరయ్య, బి. పతిరెడ్డి. పెద్దపెడ : జె. జితేంద్రరెడ్డి, ఎస్. ప్రతాపరెడ్డి. నర్సంపేట : జి. ప్రతాపరెడ్డి, ఎస్. నారాయణరావు. గూడూరు : బి.వి. జితేంద్రరెడ్డి,కె. రామచంద్రరావు. ములుగు : వై. పిచ్చిరెడ్డి, శ్రీమతి కె. దమయంతమ్మ. ఏటూరునాగారం : పి. లక్ష్మీనరసయ్య, భోజరావు.

కరీంనగర్ జిల్లా

కరీంనగర్ : ఇ. గోపాలరావు, బాలయ్య. హుస్నాబాద్ : టి. రామభూపాల్ రెడ్డి. పి. మల్లయ్య, గంగాధర : వి. జపతిరావు, వి. శివన్‌రావు. హుజూరాబాద్ : పి. జనార్దన రెడ్డి, వి. గంగాధరరావు. పెద్దపల్లి : రాజేశ్వరరావు, ఎం. రంగారెడ్డి. మెట్పల్లి : జి. రంగోపాలరావు, హెచ్. సత్యనారాయణరావు.

సుల్తానాబాద్ : రాజిరెడ్డి, టి.వి. రాజేశ్వరరావు, మంథని : పి. శివన్‌రావు, ఎం. రామిరెడ్డి, నుమాదేవుపూలు : వి. శ్రీనివాసరావు, ఎ. రాజిరెడ్డి, ఫైట్పల్లి : వి. వెంకటేశ్వరరావు, జగిత్యాల : ఎన్. జనార్దనరావు, వి. ధర్మారావు. పిల్లియాల : ఎం. మల్లారెడ్డి, జె. దామోదరరావు. వేములవాడ : పి.హెచ్. భీమంతరావు, బి. నారాయణ. సిరిసిల్ల : వి. వెంకటరెడ్డి, ఎస్. గోపాలరావు.

ఆదిలాబాదు జిల్లా

ఆదిలాబాదు : రామచంద్రారెడ్డి, తుకారాం. బోథ్ : నర్సారెడ్డి, వెంకటరామిరెడ్డి. నిర్మల్ : ఎస్. నారాయణరెడ్డి, వెంకటనరసింహారావు, ఖానాపూర్ : కె. నాగేశ్వరరెడ్డి, అబ్దుల్ జబ్బార్‌ఖాన్. ఆసిఫాబాద్ : రామచంద్రరావుదొర, పి. పోషట్టి.

నిజామాబాద్ జిల్లా

బాన్సువాడ్ : ఎస్. రామచంద్రారెడ్డి, ఆర్మూరు : జి. మధుసూదనరెడ్డి, ఎస్. రాజేశ్వర్. ధర్మపురి : జి. ఎంబరశీనివాసరెడ్డి, టి. రాజేశ్వర్, యిద్పల్లి : రేణుకాదాసరావు, నరేంద్రరెడ్డి, బన్సవాడ : జి. కృష్ణారెడ్డి, శాయిగౌడ్. ఎడ్పూర్ : రామనాథ కాపేశ్వర్, జుక్కంతరావు, కామారెడ్డి : కె.పి. రాజారెడ్డి, జి. రాజేశ్వరరావు. దోమకొండ : వెంకటగోపాలరావు, ఎం. భూపతిరెడ్డి. యెల్లారెడ్డి : పి. బాలాగౌడ్, రామచంద్రారెడ్డి.

మెదక్ జిల్లా

మెదక్ : కె. సంగమేశ్వరరావురెడ్డి, పి. జోగిరెడ్డి. జోగిపేట : ఎస్. అంజిరెడ్డి, టి. సుధారెడ్డి. రామాయంపేట : కొండల్ రెడ్డి, రాధాకిషన్. పట్టాంచేరు : పి. రామచంద్రారెడ్డి, జహీరాబాద్ : పి. నరసింహారెడ్డి, నారాయణరావు, నారాయణఖేడ్ : వెంకటరెడ్డి, బాబూరావుదేశాయ్, సిద్దిపేట : వెంకటగోపాలరెడ్డి, ఎం.డి. మెహబూబ్‌ఖాన్. దుబ్బాక : గోపాలరావు,పి.రామచంద్రయ్య. గజ్వేల్ : ఎం. రంగారెడ్డి, పి. కృష్ణారెడ్డి.

"అణు రంగంలో భారత్ ముందంజ"

డా॥ సారాభాయి పత్రికలకు వివరణ: అణు బాంబు చేయగల సామర్థ్యంపై వివరణ

న్యూఢిల్లీ, జులై 20 :

'1980 నాటికి అణుశక్తి ఉత్పత్తి రంగంలోను, అణు ఇంధన తయారీ రంగంలోను భారతదేశం పూర్తి నైపుణ్యాన్ని సంపాదించాలని చేస్తున్న కృషి చురుకుగానే ప్రారంభమైంది"అని పి టి ఐ. ప్రత్యేక వ్యాసకర్త వ్రాస్తున్నారు.

భారతదేశం పూర్తిగా దేశీయమైన శక్తి సామర్థ్యాలను వినియోగించి ఒక అణు రియాక్టర్‌ను తయారు చేయాలని సంకల్పించి వున్నది. ఇందుకు సంబంధించిన పని కల్పక్కం (మద్రాసు దగ్గర)లో సాగుతున్నది. హైదరాబాదు వద్ద పెద్ద అణు యింధన ఉత్పత్తి కర్మాగారం నెలకొనవున్నది

'సంస్థా కాంగ్రెసు ఫ్రంట్‌ను ధైర్యంగా ఎదిరిస్తాను'

ఇందిరాగాంధి ప్రకటన: ప్రజల మద్దతు తనకు కలదని బళ్ళారి సభలో వివరణ

బళ్ళారి, జులై 20:

తన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి సంస్థా కాంగ్రెసు నాయకులు తలపెట్టిన సంఘటన 'మహాత్తరం' కాకపోవడమే గాక అవలు ఐక్యసంఘటన అనేది వుండబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

నిన్నటికంటే సుమారు 75 వేల మంది హాజరైన పెద్ద బహిరంగ సభలో శ్రీమతిగాంధి మాట్లాడుతూ, సంస్థా కాంగ్రెసు నాయకుల ప్రయత్నం హేయమైనదని, ఒకవేళ ఐక్యతతో ఏర్పాటైనా దాన్ని తాముధైర్యంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నామని, సామాన్య ప్రజల అండదండలు పూర్తిగా కలవన్నవిశ్వాసం తనకు కలదని ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, జీవన పరిస్థితిలో మెరుగుదలకుతాను కృషి చేస్తున్నందున వారి అండ తనకు కలదని చెప్పారు.

కాంగ్రెసులో చాలా కాలంనుంచి విభేదాలు కలవని, గాంధిజీ నాయకత్వంలో దేశస్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసిన అనేకమందిపెద్ద కాంగ్రెసు నాయకులు, పార్టీని అదుపుచేస్తున్న వారి అనుచిత విధానాల ఫలితంగా బయటకు పోవలసి వచ్చిందని పార్టీనుంచి వైదొలగిన నుంచివారు చివరు, ఒరిస్సావంటి రాష్ట్రాలలో ప్రత్యేకంగా పార్టీలు పెట్టుకున్నారని, అదేవిధంగా తనకుకూడా అమానవరచడం ద్వారా పార్టీనుంచి వెళ్ళగొట్టవచ్చునని పార్టీ పెత్తందార్లు భావించారని, కాని ప్రజల మద్దతుతో ప్రధాని కాగలిగిన తనను ప్రజలను అమానవరచడం ద్వారా పార్టీనుంచి వెళ్ళగొట్టజక సాధ్యమా అని ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిరాగాంధి యింకా యిలా చెప్పారు:

"ఒక దశలో నేను పార్టీ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తే, ప్రధాని పదవికి రాజీనామా చేదామనుకున్నాను. కాని ప్రజాస్వామ్యంలో నమ్మకంలేని పార్టీ పెత్తందార్లు విరుకుశంగా ప్రవర్తించడానికి సిద్ధపడ్డారు. అప్పుడు వారి పెత్తందారీ తనాన్ని ప్రతిఘటించాల్సిన నిర్ణయానికి వచ్చాను.

తత్ఫలితంగా పెత్తందార్ల నాయకత్వాన గలవర్గం కాంగ్రెసునుంచి బయటకు వెళ్ళిపోయింది. వారిప్పుడు పార్లమెంటులో ప్రతిపక్షంలో కూర్చున్నారు. వీరు తమకు విశ్వాసం లేని ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక విధానాలను గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా వుంది.

ఈనాడు పేదరికం అనే తీవ్రసమస్యను దేశం ఎదుర్కొంటున్నది. దీన్ని నిర్మూలించడం ఎలాగా అన్నదే ప్రభుత్వం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య. ప్రజాస్వామ్యం, ఆర్థిక ప్రగతి లక్ష్యాలను సాధించడానికి సోషలిజం ఒక్కటేమార్గం. బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా సోషలిస్టు పంథాలో మొదటి అడుగు వేశాము. పురింతముందుకు పోవడానికి న్యాయశాస్త్ర సంబంధమైన చిక్కులను అధిగమించవలసి వున్నది.

సక్సలైట్ల సమస్య

సక్సలైట్లుపై గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని కొందరు అడుగుతున్నారు. సక్సలైట్లు మనప్రజలే. ఆర్థిక కారణాలవల్ల అసంతృప్తి చెంది సక్సలైట్లుగా మారుతున్నారు. ఇది రాజకీయంగా కంటే ఆర్థికంగా పెద్ద సమస్య. సోషలిస్టు చర్యల ద్వారా మూల కారణాలను నిరోధిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

ప్రధానమంత్రి తాను ప్రయాణంచేస్తున్న ప్రత్యేక రైలులో పత్రికాగోష్ఠి జరిపారు.

మైసూరు, మహారాష్ట్ర, సరిహద్దు వివాదంపై అడిగిన పన ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ ఈ సమస్య అతి సున్నితమైనదని, ఎలాంటి ద్వేషాలకు తావివ్వనివిధంగా దీన్ని పరిష్కరించాలని చెప్పారు.

ఈ సమస్య ఫలానా గడువులో పరిష్కరమవుతుందని తాను చెప్పలేనని మరొకప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

మైసూరు ముఖ్యమంత్రితో ఈ సమస్యపై తానిప్పుడు చర్చించడానికి కొత్త ప్రతిపాదనలేవీలేవనికూడా ఆమె తెలిపారు.

—— :o:— ——

చంపారన్ జిల్లాలో కాల్పులు

ఇద్దరి మృతి

పాట్నా, జులై 22: చంపారన్ జిల్లాలోని నారి క్షేత్రం సమీపంలో పోలీసులపై దాడి చేసిన గుంపును చెదరగొట్టేందుకు నిన్న పోలీసులు కాల్పులు జరుపగా ఇద్దరు అక్కడి అక్కడే మరణించినట్లు నిన్న ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఒక సాయుధ పోలీసు గుంపు లక్ష్యంతో పాడవా, అతను తీవ్రంగా గాయపడ్డాడని, అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

సంతాల్ పరగణాల జిల్లాలోని మధుపూర్‌లోకూడా పోలీసులు నిన్న కాల్పులు జరిపారు. అయితే ఎవరూ గాయపడలేదు. కొందరు పోలీసులు ఒక యువతి పట్ల అసభ్యంగా వ్యవహరించడం వల్ల ఆందోళన ప్రారంభమై, కాల్పులకు దారితీసినట్లు తెలుస్తున్నది.

17 రాత్రి హైదరాబాదులో గడిపి, 18 ఉదయం ప్రధానమంత్రి పైగూరు పర్యటనకు బయలుదేరి బీదర్ వెళ్లేటప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పుష్పగుచ్ఛం సమర్పించి వీడ్కోలు చెప్పారు.

సంస్థా కాంగ్రెస్ పక్షపాతకు కృషి

తిరుపతి సభలో చర్చ: నిజలింగప్ప వివరణ

బెంగుళూరు, జులై 20: పార్టీని పటిష్టం చేసి, ప్రజాస్వామ్యాన్ని, భారతదేశాన్ని రక్షించేందుకు ప్రజలను ఏ విధంగా సంసిద్ధులను చేయాలి? అన్న విషయంపై నేడు తిరుపతిలో ప్రారంభమయే దక్షిణాది రాష్ట్రాల సంస్థా కాంగ్రెసు నాయకుల సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతుందని, సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ తెలిపారు.

శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆకాశవాణిలో శ్రీమతి గాంధిని ప్రశంసించి నిత్యం వారి పార్టీ ప్రచారాన్ని సాగించే ఇందిరా కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వానికి గల రాజకీయం తమ పార్టీకి లేదని అన్నారు.

దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక విధానం పట్ల విశ్వాసంగల పార్టీలను సన్నిహితం చేయాలన్న తమ పార్టీ కృషిని ఒక కూటమిగా వక్ర మార్గంలో చిత్రీకరించినది రేడియో, కొన్ని పత్రికలేనని శ్రీ నిజలింగప్ప విమర్శించారు.

రష్యా అనవసరంగా భారతప్రభుత్వంపై తన పలుకుబడిని వినియోగిస్తున్నదన్న ఆరోపణ తమకు కలిగినందున, దేశ ప్రజాస్వామ్యాన్ని తాము రక్షించవలసి ఉన్నదని ఆయన అన్నారు. ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్ ప్రజాస్వామ్య, స్వతంత్రదేశంగా మనగలగాలని ఆయన అన్నారు.

జులై 28 నుంచి "వ్యధా వారం"

తెలంగాణా టీచర్ల గిల్డ్ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 20: తెలంగాణా ఎయిడెడ్ స్కూళ్ళు, ప్రయివేటుస్కూళ్ళ ఉపాధ్యాయుల గిల్డ్ కేంద్ర మండలి ఇటీవల సమావేశమై జులై 28 నుంచి ఆగస్టు 4 వరకు "వ్యధా వారం" జరపాలని నిర్ణయించింది.

తెలంగాణాలోని ఎయిడెడ్ స్కూళ్ళు, ప్రైవేటు స్కూళ్లల్లో పనిచేసే ఉద్యోగులందరూ, తమ సమస్యల పట్ల ప్రభుత్వవైఖరికి నిరసన సూచకంగా నల్ల బ్యాడ్జీలుధరించి స్కూళ్లకు హాజరవుతారు.

ఆగస్టు 5 లోగా తమ కష్ట నిమ్మోటరాలు పరిష్కరింపబడకపోతే, 5వ తేదీన సచివాలయం ముందు ప్రదర్శన జరపాలని కూడా నిర్ణయించబడింది.

వేతనపు నిర్ణాయక సంఘాల సిఫారసులు

చట్టబద్ధ ప్రతిపత్తికి కార్మికశాఖ వైముఖ్యం

న్యూఢిల్లీ, జులై 20: ముమ్ముందు రాబోయే వేతన నిర్ణయక సంఘాల ఏకగ్రీవ సిఫారసుల అమలు విషయంలో చట్టబద్ధమైన ప్రతిపత్తికి కేంద్ర కార్మికశాఖ సుముఖించలేదు. ఆచరణలో చిక్కులు ఉన్నాయనే కారణాన అలా చేయడం జరిగింది,

ఈ సిఫారసులను ప్రభుత్వం ఆమోదిస్తుందని లోగడ కార్మిక మంత్రులు పార్లమెంటులో ప్రకటనలు చేయడంవల్ల కార్మికులలో ఆశాభావం రేకెత్తింది.

బోర్డువారి ఏకగ్రీవ సిఫారసులు విధిగా అమలు పరుస్తారని ముందుగా తెలిస్తే కార్మికుల, యజమానుల ప్రతినిధులు మధ్య ఏకాభిప్రాయం కుదరడం కష్టసాధ్యమని కార్మిక శాఖవారు భావిస్తున్నారు.

జులై 23వ జరుగనున్న కార్మిక మంత్రిత్వ శాఖ స్థాయిసంఘంకు ఒక వివరణను రూపొందించారు. ప్రస్తుత పద్ధతిని కొనసాగించాలన్నారు. వేతనపు సంఘం సిఫారసులు కార్మికులు, యజమానులకుమధ్య ఉమ్మడి ప్రయోజన సాధనకు ప్రాతిపదికగా ఉంటాయి.

వేతన నిర్ణయకసంఘం ఏకగ్రీవ సిఫారసులు విధిగా అమలుపరుస్తారని ముందుగా తెలిస్తే కార్మిక ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు వేతనపు నిర్ణయక సంఘంలో ఏకగ్రీవ సిఫారసులకు దోహదం చేయకపోవచ్చు. వారు తమ అభిప్రాయాన్ని తరువాతదశలో వ్యక్తపరచవచ్చు.

అందువల్ల ఏకగ్రీవ నిర్ణయం అంత తేలికగా సాధ్యం కాకపోవచ్చు. అవార్డును సవాల్ చేస్తూ కోర్టుకువెళ్లే విషయంలో చిక్కుల్ని పెడనూపవచ్చు. కార్మికసంఘంవారు సూచించిన విధంగా వేతనసంఘ పద్ధతి కొనసాగాలన్నారు.

ముమ్ముందు ఏర్పాటు చేయబోయే వేతన నిర్ణయక సంఘాలను పరిశ్రమలో పనిచేసే కార్మికులు, యజమానులు సిఫారసులకు కట్టుబడిఉంటామనే పరస్పర అంగీకారం ఆధారంగా ఏర్పాటు చేయబడుతాయి. అందులో సిమెంటు, వస్త్ర, చక్కెరవంటి దేశవాళీ పరిశ్రమల విషయంలో యీ విధానం అవలంబించాలని సూచించారు.

జాతీయమైన బ్యాంకుల తొలి డైరెక్టర్ల బోర్డులు

న్యూఢిల్లీ, జులై 20: జాతీయం చేయబడిన పద్నాలుగు బ్యాంకులకు మొన్న మొదటి డైరెక్టర్ల బోర్డులను ప్రకటించారు. ఈ బోర్డులలో 46 మంది అధికారులు, 40 మంది అధికార ప్రతినిధులు వున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాత్కాలికపు డైరెక్టర్ల బోర్డులో ఈ క్రింది వారున్నారు:

శ్రీయుతులు యస్. రమానంద్‌రావు (కస్టోడియన్), వి.ఎం. దండేకర్ (అర్థికవేత్త), ఎ.హెచ్. ఎలియాస్ (స్టేట్‌బ్యాంక్‌సిబ్బంది ట్రైనింగు కళాశాల ప్రిన్సిపాలు), బ్రిజ్‌రాజ్ నారాయన్, జి. బి. వెల్కార్ (మహారాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షులు), ఎం. నరసింహం (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యదర్శి), యస్. ఎస్. పిరాల్‌కర్ (ఆర్థిక శాఖ, బ్యాంకింగు విభాగం అదనపు కార్యదర్శి).

బ్యాంక్ ఆఫ్ ఇండియా తాత్కాలికపు డైరెక్టర్ల బోర్డులో ఈక్రింది వారువున్నారు:

శ్రీయుతులు టి. డి. కన్సారా (కస్టోడియన్), సి.డి. కన్నా(ఇండస్ట్రియల్‌ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు), మనోహర్ సింగ్ మెహతా, డా. ధరమ్ నారాయన్ (వ్యవసాయ ధరల కమిషన్ అధ్యక్షులు), డి. డి. ఫరీక్, ఎ. రామన్ (రిజర్వు బ్యాంక్ డైరెక్టరు), పి. డి. కాప్రికర్ (ఆర్థిక శాఖలో ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి),

పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాత్కాలికపు డైరెక్టర్ల బోర్డులో ఈ క్రింది వారు వుంటారు:

శ్రీయుతులు ఎస్. సి. (త్రిభా) కస్టోడియన్), మహమ్మద్ అబ్దుల్లా, డా: ఎ. ఎస్. కహ్లాన్ (పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం), వి. ఎస్. కక్ (స్టేట్ హోటల్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు, జైపూరు), టి. ఎస్. పటేల్ (పటేల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ రిసర్చ్, అహమ్మదాబాదు), వి. ఎం. తెజాడే (రిజర్వు బ్యాంకు), ఎ. టి. బాంబావాలె (ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి).

బరోడా బ్యాంక్ తాత్కాలిక డైరెక్టర్ల బోర్డులో ఈ క్రింది వారు వున్నారు:

శ్రీయుతులు ఎం. జి. పరీక్(కస్టోడియన్), మాధ్. ఎస్. భార్గవ (లఘు పరిశ్రమాధికారి, కాన్పూరు), భుజంగరావుదేశాయి (అడ్వొకేట్—కోర్టు), డి. కె. దేశాయ్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్‌లో ప్రొఫెసర్, అహమ్మదాబాదు), శ్రీ మాధ్. ఎ. మెహతా, డా: సి. డి. దాతే (రిజర్వు బ్యాంకు), ఎం. కె. వెంకటాచలం (ఆర్థిక శాఖ బాడ్జెటింగ్ విభాగం సంయుక్త కార్యదర్శి.)

యునైటెడ్ కమర్షియల్ బాంక్‌తాత్కాలిక డైరెక్టర్ల బోర్డులో ఈ క్రింది వారు వున్నారు:

శ్రీయుతులు ఆర్. బి. (కస్టోడియన్), డా: డి. దత్తా (సీనియర్ రిజర్వ్ బ్యాంక్ ఫెలో, రిటైర్డ్ డైరెక్టరు - కలకత్తా), డా: ఉదయ్ బాల్దేలాల్ (గౌహతి విశ్వవిద్యాలయం— వాణిజ్య విభాగం), రఘునాథ్ ముఖోపాధ్య (ప్రాగ్రెస్ ఫార్మర్— పూర్తి టైమ్), బి. పి. సిన్హా (పాట్నా విశ్వవిద్యాలయం) బ్యాంకింగ్ అసోసియేషన్ (రిజర్వు బ్యాంకు), డా: అశోక్ మిత్రా (ఆర్థిక శాఖ)

కెనరా బ్యాంక్ తాత్కాలిక డైరెక్టర్ల బోర్డులో ఈ క్రింది వారు వున్నారు:

శ్రీయుతులు కె. పి. జె. ప్రభు (కస్టోడియన్), డా: సి. పాల్. పాండురంగారావు (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (గోల్—ఢిల్లీ) ఆర్. సి. దేశముఖ్ (ప్రాగ్రెస్ ఫార్మర్) కె. ఎస్.ఆర్. పిల్లయ్య(వ్యవసాయదారుడు) కె. ఎస్. ఆర్.రామానుజం(రిజర్వుబ్యాంకు) కె. రామమూర్తి (ఆర్థిక శాఖ).

యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీయుతులు టి.కె. జకి (కస్టోడియన్)

(మిగతా 6 వ పేజీలో)

ఇందిరనాయకత్వానవున్నదే సిసలైన కాంగ్రెసు పార్టీ

గుంటూరు పౌరసన్మానసభలో కేంద్రమంత్రి రఘురామయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 20: దేశంలో పేద ప్రజలు ఎక్కువ కాబట్టి వారి వోట్లు సంపాదించడానికి అందరూ తాము సోషలిస్టులమని చెప్పుకుంటున్నారని, అదంతా బూటకమని, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల కాంగ్రెస్ మాత్రమే పేద ప్రజలకు సేవలు చేయగలదని, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, నౌకా, రవాణా శాఖల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇక్కడ వివరించారు.

నిన్న రాత్రి ఇక్కడ గాంధి పార్కులో జరిగిన బ్రహ్మాండమైన సన్మానానికి శ్రీ రఘురామయ్య కృతజ్ఞత తెలుపుతూ శ్రీమతి ఇందిరాగాంధి అనుసరిస్తున్న శ్రేయోదాయక విధానాలను బట్టి తాను ఆమెను బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

సభకు కాపు సభ్యుడు శ్రీ శనక్కాయల అంకమ్మ నాయుడు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం తరపున శ్రీ అంకమ్మ నాయుడు శ్రీ రఘురామయ్యకు సన్మాన పత్రం సమర్పించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య శ్రీ రఘురామయ్యకు పౌర సన్మాన పత్రం సమర్పించారు. వివిధ సంస్థల వారు శ్రీ రఘురామయ్యకు పుష్పమాలాలంకృతులను గావించారు.

సన్మానానికి శ్రీ రఘురామయ్య సమాధానమిస్తూ ఇలా అన్నారు: "ప్రజలు చూపిన అభిమానం విశ్వాసాల వల్ల ఇంతటి ఉన్నత స్థితికి వచ్చాను. ప్రజా ప్రతినిధికి స్వార్థం వుండకూడదు. ప్రజా సేవ ముఖ్యం కావాలి. అధికారాన్ని ప్రజల అభ్యుదయం కోసం వినియోగిస్తాను. శ్రీమతి ఇందిరాగాంధి కమ్యూనిస్టు అని, అందువల్లనే బ్యాంకులు జాతీయం చేసిందని కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇలా ప్రచారం చేసే వారందరూ బ్యాంకుల జాతీయకరణకు అనుకూలంగా వోటు చేసినవారే.

"పరిశ్రమలు ఉత్పత్తి సాధనాల జాతీయం చేయకపోతే సామాన్య ప్రజలకు మిగిలేవి నినాదాలు మాత్రమే. ఉపన్యాసాల వర్షం ప్రసంగాలు విరంతరంగా చేస్తూవుంటే ప్రజలు విశ్వసించరు. ప్రజల విశ్వాసాన్ని మారగొడదానికే శ్రీమతి గాంధి ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నారు. ఆమె చేసే పనులు ఒక ముటా (గాంగ్) కు ఇష్టం లేదు. నాకు ఒకటే సిద్ధాంతం, వేదాంతం. నా పరిచయమేదిగా బి.డి. ఒ. అను కోరారు. నియోజక వర్గ ప్రజలకు ఏది ఇష్టమో ఏది శ్రేయస్కరమో అలా వ్యవహరించడం నా లక్ష్యం. శ్రీమతి గాంధి నాయకత్వాన గలదే సిసలైన కాంగ్రెస్" అని అన్నారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. కె. సిన్హా మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి దేశంలో ప్రతిపక్షశక్తులకు ప్రతినిధి. విప్లవాత్మక పరిణామాలకు శత్రువని అభివర్ణించారు. సిండికేట్ నాయకులు భారత జాతీయ కాంగ్రెస్‌ను బందీ చేసుకున్నారని, దాన్ని తాము విముక్తి చేశామని శ్రీ సిన్హా వివరించారు. శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రపతిగా ఎన్నికైపట్లయితే రాష్ట్రపతి భవన్ సిండికేట్ భవన్‌గా మారి వుండేదని ఆయన ఆరోపించారు.

కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమర వీరులు ఆకాంక్షించిన సోషలిస్టు సమాజ స్థాపనే కొత్త కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఈ సోషలిజం రష్యా, చైనా రకం కాదని ఆయన స్పష్టం చేశారు.

ఈ సభకు సుమారు 15 వేల మంది హాజరయ్యారు. అంతకు ముందు శ్రీ రఘురామయ్యను అలంకరించిన పూల రథంపై పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం వందన సమర్పణ చేశారు.

పౌష్టిక ఆహార పథకం కొత్తగా తొమ్మిది బ్లాకులలో అమలు

హైదరాబాద్, జులై 20: పౌష్టిక ఆహార పథకం 1970—71 లో అమలుకు ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా తొమ్మిది బ్లాకులను కేంద్ర ఆహార వ్యవసాయశాఖవారు కేటాయించారు.

బుట్టయ్యగూడెం (వ. గోదావరి) బాపట్ల (గుంటూరు) రాపూరు (నెల్లూరు), చిన్నకొత్తపల్లి (అనంతపురం) రాజంపేట) కడప) తంబళ్లపల్లి (చిత్తూరు) మల్లియార్ (కరీంనగర్) మధిర (ఖమ్మం) నర్సాపూర్ (మెదక్) సమితులలో అమలు చేయాలనేసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ కార్యక్రమం అమలుకు సమితిలోని ఎనిమిది గ్రామాల పేర్లనువెంటనే తెలియపరచవలసిందిగా బి.డి. ఒ. లను కోరారు.

చెరకు విషయాల సలహా సంఘం

రాష్ట్ర ప్రభుత్వం మూడవ దఫా ఏర్పాటు

హైదరాబాద్, జులై 20: వ్యవసాయ మంత్రి అధ్యక్షతను (పదవీరీత్యా) రాష్ట్ర ప్రభుత్వం చెరకు విషయాల సలహా సంఘాన్ని మూడవ దఫా ఏర్పాటు చేసింది. ఇందులో పరిశ్రమల శాఖ, సహకార శాఖ, మంత్రులు, వ్యవసాయ డైరెక్టరు (పదవీ రీత్యా చెరకు విషయం కమిషనరు) పరిశ్రమల డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రార్ ఇతర సభ్యులుగా ఉంటారు.

ఈ క్రిందివారు ఆయా చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులుగా, సలహా సంఘంలో ఉంటారు: శ్రీ ఆర్.వి.జి.కె. రంగారావు, శ్రీ రామా షుగర్ లిమిటెడ్, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా. శ్రీ పాగి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాపరిషత్ అధ్యక్షులు. శ్రీ ఎస్.బి.పి. సత్యనారాయణరావు, సర్వారాయ షుగర్స్ లి.తూర్పు గోదావరిజిల్లా. శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, ఆంధ్ర షుగర్స్ లి. తణుకు, ప. గో. జిల్లా. శ్రీ ఎం. సీతారామారావు, కె.సి.పి. లిమిటెడ్, ఉయ్యూరు, కృష్ణాజిల్లా. శ్రీ హైదర్‌రజా, చిత్తూరు కోఆపరేటివ్ షుగర్స్ లి. చిత్తూరు. శ్రీ బి.ఎస్.జయసింహ,నిజాం షుగర్ ఫ్యాక్టరీ,లి. బోధన్, నిజామాబాద్‌జిల్లా.

ఖండసారీ ఫ్యాక్టరీల ప్రతినిధులు: శ్రీ ఎం.వి. రామచంద్రారెడ్డి, అనంతలక్ష్మి ఖండసారి షుగర్స్, భవానీపేట, కామారెడ్డి తాలూకా, నిజామాబాద్‌జిల్లా. శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర ఖండసారి మిల్స్, తణుకు, ప. గో. జిల్లా. చెరకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులు: శ్రీ లమ్మినేని చిరంజీవిరావు, తాగరం, వయా ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా. శ్రీ వి. పాలవెల్లి, ఎం.ఎల్.ఎ., చోడవరం, విశాఖజిల్లా. శ్రీ ఎస్.వి. సోమరాజు, సామర్లకోట పంచాయితీసమితి అధ్యక్షులు, కాంగ్రెసులు, తూర్పు గోదావరిజిల్లా. శ్రీ కుంట ముక్కలబుచ్చిరాయుడు, ఎం.ఎల్.ఎ., మలకపల్లి కొఉప్పరుతాలూకా, వ. గో. జిల్లా. శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ఎం.పి., ఏలూరు. శ్రీ పుట్టగుంట ఆంజనేయులు, గోవూరి పాలెం, వయా ఉయ్యూరు, కృష్ణాజిల్లా. శ్రీ పి. నరసింహారెడ్డి, ఎం.ఎల్.సి., చిత్తూరుజిల్లా.

చెరకు విషయాల డిప్యూటీ కమిషనరు పదవి రీత్యా (ఎక్స్—అఫీషియో) సలహా సంఘం కార్యదర్శిగా ఉంటారు.

వినోబాకు జన్మదినోత్సవ కానుక

బోధ్ పూరు, జులై 20: బోధ్ పూరు డివిజను సర్వోదయ కార్యకర్తలు ఆచార్య వినోబాభావేకు ఆయన 75 వ జన్మదినోత్సవ సందర్భంగా ఒక లక్ష రూపాయలు యిచ్చారు. రాజస్థాన్ రాష్ట్ర కార్యకర్తలు అయిదు లక్షలు సమూలు చేసి యివ్వదలచారు.

సక్సయ పొలంలో ఎప్పుడు చూచినా ఏదో పెరుగుతూనే వుంటుంది. ఎట్లా పండిస్తారో అనుకుంటారు అంతా. సత్యం గ్రోమోర్ ఎరువులు వాడటానికి ఇష్టపడతారు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పెద్దు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుండటంచేత పైరుకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెరకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.

గ్రోమోర్ ఎరువులు గుప్పెడు గుప్పెడుగా వుండటం వల్ల, దల్లదానికి, మొక్కమొక్కకు వేయడానికి, గొబ్బెతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22_22_11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఇతర్లకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచి ఎరువు అని అడక్కండి. గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28_28_0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20_20_0
గ్రోమోర్ యస్.పి.కె. 22_22_11
గ్రోమోర్ యూరియా 46_0_0

కోరమాండల్ ఫెర్టిలైజర్స్

ఉల్లి ఊరినా, మల్లి పూసినా మంచి నేలనేగా, మంచి ఎరువు

గ్రోమోర్

వాడటం మంచి పంటకేగా

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం
చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIYARS-GF-II 24

నైతు సమస్యల పరిష్కారానికి సుసంఘటిత శాశ్వత సదస్సు

రైతు సదస్సులో శ్రీ రఘురామయ్య సూచన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, జులై 20: రైతులకొక సంఘటితమైన వేదిక లేకపోవటం వల్లనే రైతుల సమస్యలు ప్రదానుల దృష్టిని ఆకర్షించలేక పోతున్నాయని ఎప్పటికప్పుడు తాత్కాలికంగా ఉత్పన్నమయే రైతు సమస్యలకు ఆందోళన పూర్వకంగా పరిష్కారం సాధించడానికి శాశ్వతమైన రైతు సదస్సు ఏర్పాటని నిన్న సాయంత్రం కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య యిక్కడ రైతు సదస్సులో ఉద్బోధించారు.

మహారాష్ట్ర ప్రాంతంలో సహకార సంస్థలు రైతులను పంటమీద ఎంతఅప్పు కావాలన్నా యిస్తాయని నర్సైన ధర వచ్చేదాకా రైతు సరుకు నిల్వచేయటానికి ధన సహాయం చేస్తాయని ఆంధ్రదేశంలో సహకార పరపతి సంస్థలు రైతులకేమాత్రం సహాయం చేయటం లేదని శ్రీ రఘురామయ్య ఆరోపించారు.

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ కె.ఆర్ గణేశ్ ప్రసంగిస్తూ యీ నెల 22వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ చవాన్ జాతీయం చేయబడిన బ్యాంకు అధికారులతో చర్చలు జరుపబోతున్నారని ప్రకటించారు. బ్యాంకింగ్ పరిశ్రమను సక్రమ ఆర్థిక పునాదుంమీద నిలబెట్టడానికి దేశంలో సంపద పెంచటానికి పేదప్రజలకు పరపతి సౌకర్యం అందజేయటానికి బ్యాంకింగ్ పరిశ్రమను యీపత్తు పునర్నిర్మాణం చేయాలని అది అంత సులభమైనదికాదు.అంత త్వరలో జరిగేది కాదన్నారు ఇంతకాలం కొద్దిమంది పెట్టుబడిదారుల శ్రేయస్సుకు వినియోగించబడ్డ బ్యాంకింగ్ సంస్థలు నిర్వహణలో ఆలోచనా విధానం మారాలని, మారితేగానిపేదలకు బ్యాంకులు వినియోగపడవు అని స్పష్టం చేశారు.

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. కె. సిన్హా ప్రసంగిస్తూ భారతదేశం మధ్యతరగతి, పేద తరగతి ప్రజలకు చెందినదని దేశ సంపదను వృద్ధి చేసేది వారని అందువల్లవారికి సరుకు సాకర్యములు కలుగ చేయాలన్నారు. జాతీయం చేయబడ్డ బ్యాంకుల నిర్వహణాధికారులపై యీ బాధ్యత పడిందన్నారు.

దేశంలోని పనరులన్నిటిని సమీకరించి దేశంయందను అభివృద్ధి పరచి నిరుద్యోగాన్ని నిర్మూలించటాన

పంచాంగం

శ్రీ సాధారణనామ సం. ఆషాఢ బ. తదియ
1970 సం. జులై 21 మంగళవారం
సూర్యోదయం: ప. 2.52, సూర్యాస్తమయం: ప. 6.17, చంద్రోదయం: ప. 2.45 మొదలు 4.11 వరకు.

1970 సం. జులై 22 బుధవారం
సూర్యోదయం: ప. 11.44, సూర్యాస్తమయం: ప. 5.52, చంద్రోదయం: తె. 3.50, చంద్రాస్తమయం: ప. 11.43 మొదలు 1.01 వరకు.

ఆంధ్రపత్రిక
ఒరుసేయువి యొవరించిన
వినవన యప్రియము తవ మనంబువకగు దా
నోరులకు నవి సేయకునికి
పనాతుణము పరమ ధర్మ పథముల కెల్లన్
మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. ఆషాఢ బ. తదియ
మంగళవారం

ప్రజాస్వామ్య పక్షాల సంఘటన

—— ——o:o—— ——

దేశంలో జాతీయ ప్రజాస్వామ్య పక్షాల సంఘటన విషయమై జనసంఘం ఒక విశదమైన తీర్మానాన్ని ఆమోదించింది. బయట అటువంటి సంఘటనకు ముందు పార్లమెంటులో ప్రజాస్వామ్య పక్షాల సంఘటన జరగాలని జనసంఘం ఆశిస్తున్నది. కాంగ్రెసు తీర్మానాన్ని శ్రీ మొరార్జీ వివరించిన పద్ధతిలో కూడా ఈ అంశమే ప్రధానమై ఉంది. పోతే ఈ సంఘటనలో తక్కిన ప్రక్షపక్షాలు ఏవి కలుస్తాయో, ఏవి కలవవో తెలియదు. సంయుక్త సోషలిస్టు పార్టీ వారు కాంగ్రెసు తీర్మానాన్ని అది ఒక పద్ధతిలో విమర్శిస్తున్నారు. ఆ తీర్మానంలో కాల వ్యవధి కార్యక్రమాలు మొదలైనవి లేవన్నది వారి ప్రధానమైన విమర్శగా కనిపిస్తున్నది. పి.ఎస్.పి. వైఖరి వారి బరోడా సిద్ధాంతంలోనే పరితిమై ఉంది. ఇటువంటి విషయాలను ఇట్లా ఉంచేసినా, ఇప్పట జనసంఘం వారు కూడా ఎమర్జెన్సీ కనీస కార్యక్రమాన్ని గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఇది ఒక విధంగా ఉచితమైన పద్ధతిగా తోస్తుంది. కొన్ని పార్టీలు పార్లమెంటులో కలిసి పని చేయాలనుకుంటున్నప్పుడు ఏదో ఒక పథకం అక్కడికి కనీస కార్యక్రమాన్ని తయారు చేసి లాభం లేదు. ఆ అన్ని పక్షాలు కూర్చుని, ఆ కనీస కార్యక్రమాన్ని, పరస్పర విరోధం లేని పద్ధతిలో నిర్మాణం చేసుకోవలసి ఉంటుంది. ఈ విషయాన్ని కొన్ని పార్టీలు గమనించ లేకపోవడం విచారాన్ని కలిగిస్తుంది.

అసలు ఇప్పుడు దేశంలో జాతీయ ప్రజాస్వామ్య పక్షాలు కలిసి పనిచేయడం అన్నది ఒకే ఒక లక్ష్యంతో జరగవలసి ఉన్నట్లు దేశంలో ఏర్పడుతున్న పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ముందు దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాలను పరిరక్షించుకోగలిగితే, అప్పుడు అన్ని పంగరులు సుష్టుగా ఆలోచించుకోవచ్చు. అంగా ఇప్పట ఈ జాతీయ ప్రజాస్వామ్య పక్షాల సంఘటన అన్నది ప్రాథమ్యతలను బట్టి ఏర్పడటము, కొనసాగడము జరగవలసి ఉంటుంది. ఫ్రాన్సులో ప్రజాస్వామ్య శక్తులు తమ అస్తిత్వాన్ని రక్షించడం కోసం నాల్గవ రిపబ్లిక్ పడిన పని అక్కడ కమ్యూనిస్టులను భారతదేశంలో ప్రజాస్వామ్య వాదులు ఒక్క ప్రజాస్వామ్య వాదులు కూడా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. అప్పటి ఆ కాలంలో తక్కిన విషయాలన్నీ అనుషంగికాలై, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రధానమైన విషయం అయిపోయింది. ఇనాళ్లవ రిపబ్లిక్ ఎంత నిష్ప్రయోజనమైనదిగా చరిత్రలో పేరు పొందినా, ఫ్రాన్సులో ప్రజాస్వామ్యానికి తూట్ రాకుండా చూడగలిగింది.

ఇటువంటి అన్ని విషయాలను ఆలోచించే శ్రీ కామరాజ్ "దేశాన్ని కాపాడాలి" అన్న నినాదాన్ని ఇచ్చారు. ఆ నినాదాన్ని దేశంలో ప్రజాస్వామ్య వాదులు జాతీయ వాదులు అంతా హర్షిస్తున్నారు. పిచ్చితనం ఏమంటే, ఇది కొత్త కాంగ్రెసులో కమ్యూనిస్టులలో వైరస్యాన్ని కల్పన చేస్తున్నది. కొత్త కాంగ్రెసు నాయకుల ప్రసంగాలను చూచినా, కమ్యూనిస్టు నాయకులు, ముఖ్యంగా మితవాది కమ్యూనిస్టు పార్టీ ధోరణిని చూస్తే, వారు ఈ జాతీయ శక్తుల సంఘటన సంకల్పాన్ని చూచి ఎట్లా బెదిరిపోతున్నదీ వ్యక్తం అవుతున్నది. ముఖ్యంగా ప్రధాన మంత్రి గిడిగ్ ప్రసంగం కొత్త కాంగ్రెసు ధోరణికి ఒక ఉచ్చు తునకి. తన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెసు పార్టీ, జనసంఘం, స్వతంత్ర పార్టీల సహాయంతో ప్రయత్నం చేస్తున్నదని ఆమె అచ్చటి ప్రసంగంలో ఆరోపించారు.

ప్రజాస్వామ్యంలో ఒకపార్టీ ప్రభుత్వాన్ని రాజ్యాంగ విహితమైన పద్ధతులలో త్రోసివేసే ఇంకో పార్టీకి కొన్ని పార్టీలు కలిసి అధికారంలోనికి రాగలిగితే అది ఎట్లా దోషం అవుతుంది? దేశంలో కొన్ని కొన్ని రాష్ట్రాలలో ఇట్లా జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందుకు ఉత్తర ప్రదేశ్ ఇటీవలి చరిత్రే ఒక ఉదాహరణం. కాబట్టి కాంగ్రెసు పార్టీగాని లేక ఇతర పార్టీలుగాని అటువంటి ప్రయత్నం నిజంగా చేస్తూ ఉంటే, అది ప్రజాస్వామ్య ధర్మేతరం అని ఎట్లా అనగలం? పైగా అది ప్రతి యోగ్యక్ ప్రతి పక్షం హక్కు కూడాను.

కాబట్టి ఊరకనైన వాదాల వల్ల లాభంలేదు. ప్రజాస్వామ్యంలో ఆ వాదాలు చెల్లవు. ఇప్పుడు ప్రధాన మంత్రి కూడా పార్లమెంటులో కొన్ని కొన్ని పక్షాల అండదండలతోనే ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నారని గ్రహించినప్పుడు, తక్కిన పార్టీలకు కూడా ఈ లక్ష్యసాధనకై అటువంటి అండదండలను పార్లమెంటులో సాధించుకోవడానికి హక్కున్నదనే విదితం అవుతున్నది.

ఇటువంటి ఇన్ని విషయాల దేశంలో ప్రజాస్వామ్యవాదులు, జాతీయ ప్రజాస్వామ్య పక్షాలు గమనించవలసి ఉంది. అంతేగాక, ఎవరో ఏవో పదజాలం వాడుతున్నారని, మనమూ అటువంటి పదజాలం వాడితేనే గాని లాభం లేదన్న అనిశ్చయకమన సైత్వంలో ఎవరూ పడి కూడదు. దేశం అవసరాలు ఏమిటి? దేశంలో సాధించవలసింది ఏమిటి? అన్న ముఖ్య విషయాలు ఆధారంగా కార్యకారి, ప్రయోజనము అయిన కార్యక్రమాన్ని సిద్ధం చేసుకోవచ్చు. అభివృద్ధి అన్నది పిడివాదాల మీద నిర్మాణం కాదు. ఈ విషయాన్ని ముందు గ్రహించవలసి ఉంది. ఇప్పుడు తరువాతలో సమావేశంలో ఉన్న కాంగ్రెసు నాయకులు ఇటువంటి అన్ని విషయాలను ఆలోచించి, తమ ముందు మార్గాన్ని సమర్థంగా నిర్ణయించుకోగలరని ప్రజలు ఆశిస్తున్నారు.

శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతంలో సక్సెలైటు బెడద సమసినట్లేనా!

పోలీసులతో జరిగిన సంఘర్షణలో ప్రముఖ సక్సెలైటు నాయకులు సంఘటన సత్యం, అప్పి భుక్కైలాసులు మరణించారు. వీరి ఉద్యమం సమసిపోయిందన్న ఆంధ్రప్రదేశ్ అంటూనా ప్రచారమైంది శ్రీకాకుళం జిల్లాలో సక్సెలైటు ఉద్యమం ఎంతవరకు దెబ్బతింది? తాత్కాలికంగా కొంతవరకు యీ ఉద్యమం నష్టపడినదేమోకాని పూర్తిగా సమసిపోతుందనడానికి లేదు. సక్సెలైట్ ఉద్యమం దేశవ్యాప్తి ఉద్యమంగా చేయాలని ప్రయత్నిస్తున్నప్పుడు ఈ ప్రాంతంలో నాయకుడు పోయినంత మాత్రాన ఉద్యమం రూపుమాసిపోతుందా?

ఒక నాయకుడు పోతే ఇంకో నాయకుడు తయారవుతాడని అందువల్ల ఉద్యమం సజీవంగా ఉన్న అభిప్రాయం ఒకటి వినవస్తున్నది.

ఇదంతా పులిల నాగేశ్వరావు, మామిడి అప్పలనాయుడు, డా: దేవదేవి మల్లికార్జునరావు వంటి రెండవ శ్రేణి నాయకులు యింకా బయటనే ఉన్నారు కదా!

వెంటపు సత్యం క్రింద మారు దళాలు వుండేవి, 40 దళాలు పైగా పశ్చిమ బెంగాల్‌కు వెళ్ళాయని తెలుస్తున్నది. వాటిలో ఎన్ని దళాలు యింకా వరకు పోలీసు అరెస్టు చేశారు? ఎంత మందిని హతమార్చారు. యీ సమాచారం వివరాలు యింకా తెలియరావడం లేదు.

నాగభూషణం పట్నాయక్ ఒక గొప్ప వక్త. రైలులోనుంచి పారిపోయి ఒరిస్సా ఆంధ్రల మధ్య తిరుగుతూ ఉన్నాడని వినవస్తున్నది. యిలా వుంది పరిస్థితి.

ఇప్పటికంగా గిరిజనులలో సక్సెలైట్ సిద్ధాంతం బాగా బీర్గించుకుపోయినట్టు గోచరిస్తున్నది. మరి వీరి చిడ్డలను సక్సెలైట్ ఉద్యమంలోనేరకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై వుంది.

గిరిజనుల అసంతృప్తి

కేవలం నాటిది కాదు

విశాఖపట్నంజిల్లాలో గిరిజనుల అసంతృప్తి యీ నాటిదికాదు. బ్రిటిషు ప్రభుత్వం అధికారులకు, జమీందారులకు, ముటాదారులకు "వెట్టి"లనే పేర గిరిజనులతో వారికి చేయించుకోవడం అలవాటయింది. కూలీవారి లేని ఆ వారిని గిరిజనులు ప్రాణభీతితో నోరు మెదపకుండా చేసేవారు.

19..—3 ప్రాంతంలో చింతపల్లి అడవులలో రోడ్లు వేయించడం నాటి డివ్యూటీ తహసిల్దార్ గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన కూలి యివ్వక పోవడం అందువల్ల శ్రీ అల్లూరి సీతారామరాజు అలజడి ఒక రకంగా గిరిజనుల అసంతృప్తికి నాందీప్రస్తావనవంటిది. దానిని నర్దుకోవడానికి నాటి ప్రభుత్వానికి తలప్రాణంతోకకు వచ్చిందనిపిస్తుంది.

తరువాత పులపు సుజన కోటలో గిరిజనుల తిరుగుబాటు. 1940లో జయపురం సంస్థానాధీశుడు పులపు పట్టతులమీద వారు తిరుగుబాటు చేశారు. అయితే యిది కొద్దిలో సమసిపోయింది.

కురుపాం జమీందారులు గిరిజనులకు చేసిన అన్యాయాలు వారిలో అసంతృప్తికి కొంతవరకు దోహదం చేశాయి.

1950 సంవత్సరం వరకు శ్రీకాకుళం విశాఖపట్టణంజిల్లాలు రెండు ఒకే జిల్లాగా వుండేవి. కురుపాం జమీందారులు గిరిజనులకు చేసిన అన్యాయాలు వారిలో కొంత అసంతృప్తి కలిగించాయని చెప్పవచ్చు. ఈ అంశములు అధికార పత్రములు పరిశీలిస్తే తెలుస్తుంది.

గిరిజనుల పారంపర్యహక్కులను, ఆస్తి హక్కులను, వ్యక్తి హక్కులను కాపాడే చట్టాలు ఉన్నాయి.

అయితే జమీందారుల రద్దు తరువాతలో మరికొంత గమనార్హమైన వ్యవహారం పోగొట్టు తెలుస్తున్నది. పట్టాలు యిచ్చే అధికారాన్ని జమీందారులు ఉపయోగించుకుని వారి ఆశ్రితులకు యిష్టమైనవారికి భూములు పట్టాలు యిచ్చారు. జమీందారీ రద్దు చట్టం అమలుకు రాగానే కురుపాం రాజా వారితో పాటుకుబడిగల బయట ప్రాంత ప్రజలు పట్టా సంపాదించి వ్యవసాయం సాగించారు. అది ఒక వంక సాగుతూ వస్తున్నది.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ మందా యస్ నాగిరెడ్డి ఒక్కుడు కురుపాం అడవులలో అజ్ఞాతవాసం జరిపారని వినికిడి. మరి వారు వాడుగానించిన ప్రచార ప్రభావం ఊరికే పోతుందా? గిరిజనుల అసంతృప్తి పెచ్చరిల్లి చేయడానికి దోహదకారికాలేదా?

ఇలా అనేక దశలలో ఏర్పతరబడిగావారిలో ఉన్న అసంతృప్తి కొనసాగుతూ వస్తున్నదని పరిశీలనమీద తెలుతుంది.

సత్యం చరిత్ర

ఇక పోతే అసలు కథకు వద్దాం. కొండబాడి అనే గిరిజనవల్లిలో వెంటపాపు సత్యనారాయణ పేస్టరుగా ఉండేవారు. ఆయన అక్కడ గిరిజన సహకార సంఘం ఏర్పాటు చేశారు. అప్పుడు ఆయనను కమ్యూనిస్టు అనడానికి వీలు లేదు. గిరిజనులకోసం సహకార సంఘం నెలకొల్పడం ప్రభుత్వానికి అంతగా నచ్చినట్లు అనిపించదు. ఉపాధ్యాయ వృత్తి విడనాడితావా? లేక సహకార సంఘాన్ని ఎత్తివేస్తావా? అని విద్యాశాఖవారు ఆయనపై ఒత్తిడి తెచ్చారట. ఇది స్వరాజ్యం వచ్చిన తరువాత జరిగిన సంఘటన అనే అంశం మరువరానిది.

ఉపాధ్యాయ వృత్తిని విడనాడి గిరిజనులలో విద్యాత సాధనకు శ్రీ సత్యం కృషి మొదలు పెట్టారు. అక్కడక్కడ ఆజ్ఞాతంగావున్న కమ్యూనిస్టులకు ఉపయోగపడ్డారు.

ఎక్కువ వ్యవసాయ కూలీ కోరడం పంటలు కోసుకుపోవడం, పంటలు దోచుకుపోవడంవంటి కార్యకలాపాలు సత్యం నాయకత్వం క్రింద గిరిజనులు సాగించడం ప్రారంభించారు.

గిరిజనులలో గల అసంతృప్తికి సత్యం ప్రోత్సాహం లభించడంలో యీ విధమైన రూపం దాల్చింది. అయితే హత్యలు, సరకడాలు, తంత్రవేరాడ దీయడాలు వంటివి ఏమీ వుండేవి కావు.

భూభాగందులు మొట్టమొదట హింసా కాండను ప్రారంభించారని యిద్దరుముగ్గురు గిరిజనులను తుపాకులకు ఎరగానించారని చెప్పబడుతున్నది. ఇది ముఖ్యమైన మార్పు.

అంతే నక్సలైటులు అవిడే గిరిజనులు యింకా హింసా కాండకు దిగారు.

40 మంది భూభాగందులను, వడ్డీ వ్యాపారులను, తమ అచూకీ పోలీసులకు తెల్పిన వారిని నక్సలైటులు వరికి చేశారు.

ఏది ఏమైనా గిరిజనులలో కలసి మెసలి జీవించడానికి సత్యం రెండు వివాహాలు చేసుకున్నాడు. వారిలో జటపులు, సవరలు అనే రెండు తెగలు ఉన్నాయి. రెండు తెగలకు చెందిన వారిని పెళ్ళి చేసుకున్నాడు.

పోలీసు కాల్పులకు గురి కావడానికి అయిదు అరువెలువుందు సత్యం మూడవవివాహం చేసుకున్నాడు.

బెంగాల్ నక్సలైటు ఉద్యమం పశ్చిమ బెల్లింది. ఆంధ్రప్రదేశ్, వైజాగ్, మద్రాస్ లను కలిపి నక్సలైటు అధిష్టానవర్గం వారు ఒక జోనుగా రూపొందించి దానికి వెంటపల్లి సత్యంను నాయకునిగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

స్త్రీలుకూడా నక్సలైటు దళాలలోవున్నారు. గెరిల్లాయుద్ధం తరిఫీదులు యిస్తున్నారు. దాడులు సాగిస్తున్నారు. దోపిడీలు, హత్యలు జరుగుతున్నాయి. యిలా పుంది నక్సలైటు ఉద్యమం.

బోరకొండల సంఘటన

బోరకొండలో గొట్టివాడ సమీపంలో సాయుధ నక్సలైటులకు, సాయుధ పోలీసులకు ఘర్షణ గతవారం జరిగింది. పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుఆదిభట్లకైలాసంనుకాల్చివేసాడు. వెంపటపు సత్యం సుస్తీతో ఉన్నాడు. శ్రీకాకుళం డాక్టరు తోసు యితరులతో పరారీలోకి ఒక గుట్టచాటున దాక్కున్నాడు. ఈ దాడిలో పోలీసులు పసిగట్టారు. సర్దుమణిగాక సత్యం పరారీ కావడానికి ప్రయత్నిస్తుండగా పోలీసుసబ్‌యిన్‌స్పెక్టర్ సత్యాన్ని కాల్చి వాత పెట్టాడు. చనిపోయింది సత్యం అనుకోలేదు.

కొందరు ప్రజలు అక్కడకు వచ్చి సత్యాన్ని ఆసవాలు పట్టారు. అప్పుడు తెలిసిందట కాల్చివేసింది సత్యాన్నని. ఎంతపరిశీలించి చూచినా గిరిజనులలో అసంతృప్తికి, శ్రీకాకుళంజిల్లా ప్రాంతంలో నక్సలైటు ఉద్యమం పెరగడానికి బాధ్యత ఎవరిది అన్నప్రశ్న చాలా మందిని వేధిస్తూనే వుంది. ఇందుకు బాధ్యత ప్రభుత్వం పైనా లేదా అనిపిస్తుంది. మరి పది పదిహేను సంవత్సరాలముంచి పార్వతీపురం ప్రాంతంలో ఉద్యోగం చేసిన అధికారులు బాధ్యత ఎంతవరకు? యింకా ప్రశ్నలుగానే మిగిలి పోతున్నాయి.

భూములు గిరిజనులకు యిచ్చామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అసలు గిరిజన ప్రాంతాలకు వెళ్ళి వాస్తవ పరిస్థితులను ఎంతమంది అధికారులు తెలుసుకుంటున్నారు. రాజధాని నగరంలోను లేదా శ్రీకాకుళం పట్టణంలోను కూర్చుని ఏదో చుట్టపుచూపుగా గిరిజన ప్రాంతాలకు వెళ్ళి వస్తే అటు గిరిజనులకుగాని యిటు ప్రభుత్వానికి గాని సమకూరే ప్రయోజనం ఏమిటి? కేవలం కాల్పులు జరుపడంవల్లనే ఉద్యమాన్ని అణచి వేయడం సాధ్యమా? గిరిజనులలో గూడుకట్టుకున్న అసంతృప్తిని ప్రభుత్వం తొలగించాలి. అందుకు తగిన దృక్పథం చిత్తశుద్ధితో అధికారికంగా లేకుండా చేయాలి. గిరిజన సహకార సంస్థలకు మరింత ఎక్కువగా ధనం సమకూర్చాలి. వారికి తినడానికి తిండి కట్టుబట్ట, ఉండడానికి యిల్లు కల్పించాలి.

వీటి సాధనకు ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం కావాలి. మరి గిరిజన శాఖ మంత్రి ఒకరు, అంతరంగిక వ్యవహారాలమంత్రి ఒకరు, అడవుల మంత్రి ఒకరు మరి సమన్వయం కుదిరితేదేనా? తేదేనా గిరిజనాభ్యుదయానికి ప్రాథమిక ఏర్పడదు.

తిండిగింజలు, జీవితావసర వస్తువులు గిరిజనులకు ప్రభుత్వం సమకూర్చాలి. సంతలలో ప్రభుత్వం దుకాణాలు నెలకొల్పాలి. గిరిజనులు పండించే అల్లం కూరలు మొదలయినవి ఖరీదు చేసి, వారిని దోపిడి చేసేవారి బారినుంచి కాపాడాలి. అప్పుడు ప్రభుత్వం యిచ్చే సబ్సిడీవల్ల ప్రయోజనం సమకూరుతుంది. వడ్డీ వ్యాపారుల బారినుండి గిరిజనులకు విముక్తి కలుగ జేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయవలసి ఉంటుంది. సంవత్సరం పొడవునా గిరిజనులకు జీవనోపాధి ఉండేవిధంగా చూడాలి. అప్పుడు వారు నక్సలైటు పడ్డతులను విడనాడి ప్రశాంతజీవితం సాగించడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఖర్చు తగ్గిద్దామనే ఉద్దేశ్యంతో పోలీసు దళాలను శ్రీకాకుళం నుంచి తరలిస్తే మళ్ళీ నక్సలైటు బెడద పెరిగే ప్రమాదం ఉందనుకుంటున్నారు.

ఆంధ్రపత్రిక పిలిఖరి

వారి ఆశ్రితులకు యిష్టమైనవారికి భూముల పట్టాలు యిచ్చారు. జమీందారీ రద్దు చట్టం అమలుకు రాగానే కురుపాం రాజా వారితో పాటుకుబడిగల బయట ప్రాంత ప్రజలు పట్టా సంపాదించి వ్యవసాయం సాగించారు. అది ఒక వంక సాగుతూ వస్తున్నది.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ మందా యస్ నాగిరెడ్డి ఒక్కుడు కురుపాం అడవులలో అజ్ఞాతవాసం జరిపారని వినికిడి. మరి వారు వాడుగానించిన ప్రచార ప్రభావం ఊరికే పోతుందా? గిరిజనుల అసంతృప్తి పెచ్చరిల్లి చేయడానికి దోహదకారికాలేదా?

ఇలా అనేక దశలలో ఏర్పతరబడిగావారిలో ఉన్న అసంతృప్తి కొనసాగుతూ వస్తున్నదని పరిశీలనమీద తెలుతుంది.

సత్యం చరిత్ర

ఇక పోతే అసలు కథకు వద్దాం. కొండబాడి అనే గిరిజనవల్లిలో వెంటపాపు సత్యనారాయణ పేస్టరుగా ఉండేవారు. ఆయన అక్కడ గిరిజన సహకార సంఘం ఏర్పాటు చేశారు. అప్పుడు ఆయనను కమ్యూనిస్టు అనడానికి వీలు లేదు. గిరిజనులకోసం సహకార సంఘం నెలకొల్పడం ప్రభుత్వానికి అంతగా నచ్చినట్లు అనిపించదు. ఉపాధ్యాయ వృత్తి విడనాడితావా? లేక సహకార సంఘాన్ని ఎత్తివేస్తావా? అని విద్యాశాఖవారు ఆయనపై ఒత్తిడి తెచ్చారట. ఇది స్వరాజ్యం వచ్చిన తరువాత జరిగిన సంఘటన అనే అంశం మరువరానిది.

ఉపాధ్యాయ వృత్తిని విడనాడి గిరిజనులలో విద్యాత సాధనకు శ్రీ సత్యం కృషి మొదలు పెట్టారు. అక్కడక్కడ ఆజ్ఞాతంగావున్న కమ్యూనిస్టులకు ఉపయోగపడ్డారు.

ఎక్కువ వ్యవసాయ కూలీ కోరడం పంటలు కోసుకుపోవడం, పంటలు దోచుకుపోవడంవంటి కార్యకలాపాలు సత్యం నాయకత్వం క్రింద గిరిజనులు సాగించడం ప్రారంభించారు.

గిరిజనులలో గల అసంతృప్తికి సత్యం ప్రోత్సాహం లభించడంలో యీ విధమైన రూపం దాల్చింది. అయితే హత్యలు, సరకడాలు, తంత్రవేరాడ దీయడాలు వంటివి ఏమీ వుండేవి కావు.

భూభాగందులు మొట్టమొదట హింసా కాండను ప్రారంభించారని యిద్దరుముగ్గురు గిరిజనులను తుపాకులకు ఎరగానించారని చెప్పబడుతున్నది. ఇది ముఖ్యమైన మార్పు.

అంతే నక్సలైటులు అవిడే గిరిజనులు యింకా హింసా కాండకు దిగారు.

40 మంది భూభాగందులను, వడ్డీ వ్యాపారులను, తమ అచూకీ పోలీసులకు తెల్పిన వారిని నక్సలైటులు వరికి చేశారు.

ఏది ఏమైనా గిరిజనులలో కలసి మెసలి జీవించడానికి సత్యం రెండు వివాహాలు చేసుకున్నాడు. వారిలో జటపులు, సవరలు అనే రెండు తెగలు ఉన్నాయి. రెండు తెగలకు చెందిన వారిని పెళ్ళి చేసుకున్నాడు.

పోలీసు కాల్పులకు గురి కావడానికి అయిదు అరువెలువుందు సత్యం మూడవవివాహం చేసుకున్నాడు.

బెంగాల్ నక్సలైటు ఉద్యమం పశ్చిమ బెల్లింది. ఆంధ్రప్రదేశ్, వైజాగ్, మద్రాస్ లను కలిపి నక్సలైటు అధిష్టానవర్గం వారు ఒక జోనుగా రూపొందించి దానికి వెంటపల్లి సత్యంను నాయకునిగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

స్త్రీలుకూడా నక్సలైటు దళాలలోవున్నారు. గెరిల్లాయుద్ధం తరిఫీదులు యిస్తున్నారు. దాడులు సాగిస్తున్నారు. దోపిడీలు, హత్యలు జరుగుతున్నాయి. యిలా పుంది నక్సలైటు ఉద్యమం.

బోరకొండల సంఘటన

బోరకొండలో గొట్టివాడ సమీపంలో సాయుధ నక్సలైటులకు, సాయుధ పోలీసులకు ఘర్షణ గతవారం జరిగింది. పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుఆదిభట్లకైలాసంనుకాల్చివేసాడు. వెంపటపు సత్యం సుస్తీతో ఉన్నాడు. శ్రీకాకుళం డాక్టరు తోసు యితరులతో పరారీలోకి ఒక గుట్టచాటున దాక్కున్నాడు. ఈ దాడిలో పోలీసులు పసిగట్టారు. సర్దుమణిగాక సత్యం పరారీ కావడానికి ప్రయత్నిస్తుండగా పోలీసుసబ్‌యిన్‌స్పెక్టర్ సత్యాన్ని కాల్చి వాత పెట్టాడు. చనిపోయింది సత్యం అనుకోలేదు.

కొందరు ప్రజలు అక్కడకు వచ్చి సత్యాన్ని ఆసవాలు పట్టారు. అప్పుడు తెలిసిందట కాల్చివేసింది సత్యాన్నని. ఎంతపరిశీలించి చూచినా గిరిజనులలో అసంతృప్తికి, శ్రీకాకుళంజిల్లా ప్రాంతంలో నక్సలైటు ఉద్యమం పెరగడానికి బాధ్యత ఎవరిది అన్నప్రశ్న చాలా మందిని వేధిస్తూనే వుంది. ఇందుకు బాధ్యత ప్రభుత్వం పైనా లేదా అనిపిస్తుంది. మరి పది పదిహేను సంవత్సరాలముంచి పార్వతీపురం ప్రాంతంలో ఉద్యోగం చేసిన అధికారులు బాధ్యత ఎంతవరకు? యింకా ప్రశ్నలుగానే మిగిలి పోతున్నాయి.

భూములు గిరిజనులకు యిచ్చామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అసలు గిరిజన ప్రాంతాలకు వెళ్ళి వాస్తవ పరిస్థితులను ఎంతమంది అధికారులు తెలుసుకుంటున్నారు. రాజధాని నగరంలోను లేదా శ్రీకాకుళం పట్టణంలోను కూర్చుని ఏదో చుట్టపుచూపుగా గిరిజన ప్రాంతాలకు వెళ్ళి వస్తే అటు గిరిజనులకుగాని యిటు ప్రభుత్వానికి గాని సమకూరే ప్రయోజనం ఏమిటి? కేవలం కాల్పులు జరుపడంవల్లనే ఉద్యమాన్ని అణచి వేయడం సాధ్యమా? గిరిజనులలో గూడుకట్టుకున్న అసంతృప్తిని ప్రభుత్వం తొలగించాలి. అందుకు తగిన దృక్పథం చిత్తశుద్ధితో అధికారికంగా లేకుండా చేయాలి. గిరిజన సహకార సంస్థలకు మరింత ఎక్కువగా ధనం సమకూర్చాలి. వారికి తినడానికి తిండి కట్టుబట్ట, ఉండడానికి యిల్లు కల్పించాలి.

వీటి సాధనకు ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం కావాలి. మరి గిరిజన శాఖ మంత్రి ఒకరు, అంతరంగిక వ్యవహారాలమంత్రి ఒకరు, అడవుల మంత్రి ఒకరు మరి సమన్వయం కుదిరితేదేనా? ఈ మాటికి సమన్వయంకుదిరితేదేనా గిరిజనాభ్యుదయానికి ప్రాథమిక ఏర్పడదు.

తిండిగింజలు, జీవితావసర వస్తువులు గిరిజనులకు ప్రభుత్వం సమకూర్చాలి. సంతలలో ప్రభుత్వం దుకాణాలు నెలకొల్పాలి. గిరిజనులు పండించే అల్లం కూరలు మొదలయినవి ఖరీదు చేసి, వారిని దోపిడి చేసేవారి బారినుంచి కాపాడాలి. అప్పుడు ప్రభుత్వం యిచ్చే సబ్సిడీవల్ల ప్రయోజనం సమకూరుతుంది. వడ్డీ వ్యాపారుల బారినుండి గిరిజనులకు విముక్తి కలుగ జేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయవలసి ఉంటుంది. సంవత్సరం పొడవునా గిరిజనులకు జీవనోపాధి ఉండేవిధంగా చూడాలి. అప్పుడు వారు నక్సలైటు పడ్డతులను విడనాడి ప్రశాంతజీవితం సాగించడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఖర్చు తగ్గిద్దామనే ఉద్దేశ్యంతో పోలీసు దళాలను శ్రీకాకుళం నుంచి తరలిస్తే మళ్ళీ నక్సలైటు బెడద పెరిగే ప్రమాదం ఉందనుకుంటున్నారు.

దినఫలాలు

మాతవ వ్యవహారాలకు : జులై 21 మంగళవారం మధ్యాహ్నం గం 2.52 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 22 బుధవారం మధ్యాహ్నం గం. 11.44 వరకు తిథి మంచిదికాదు తరువాత మంచిది. ఉదయం గం. 5.52 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణము : జులై 21 మంగళవారం మధ్యాహ్నం గం. 2.52 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం. 8.17 వరకు నక్షత్రం మంచిది. (ఉత్పాతయోగం మంచిదికాదు). తరువాత సామాన్యం (మృత్యుయోగం మంచిది కాదు.) 22 బుధవారం మధ్యాహ్నం గం. 11.44 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 5.52 వరకు నక్షత్రం సామాన్యం (మానసయోగం మంచిది). తరువాత మంచిదికాదు. (వజ్ర యోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : జులై 21— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయికాని కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన అవసరమైన శ్రమకు గురికాగలరు. సహనముతో కూడిన వ్యవహారాలు తరుచుగా లాభించగలవు. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

21 7 1970 మంగళవారం
తిథి సం. 1892 ఆషాఢ మాసం 30

మేషం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. భరణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటి వారిలో గౌరవం లభించగలదు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

మిథునం

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మారిన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆశ్లేష నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు. వినోదాలకోసం పోల్గొంటారు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

ఏ వ్యవహారంలోను ఇతరులపీద ఆధారపడడం తగదు. వృత్తిలో సాటివారితో ప

జాతీయ శక్తుల ఐక్యసంఘటన

వాజ్‌పాయ్ విశదీకరణ: ముస్లింలీగ్ సమ్యావిష్టులు వుండరాదని స్పష్టీకరణ

చండీగఢ్, జులై 20 :

పార్లమెంటులో జాతీయ పార్టీల సంఘటన అంటే అయా పార్టీల విలీనం కాదని, దేశానికి అవసరమైన ప్రత్యామ్నాయ శక్తులను కూడగట్టే ప్రత్యేక ప్రయోజనంతో జాతీయపార్టీలను సన్నిహితం చేసి ఒకే వేదికగా ఏర్పాటు చేయడమేనని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ బి. వాజ్‌పాయ్ నిన్నిక్కడ చెప్పారు.

దేశంలోని జాతీయవాద శక్తులను పటిష్టం చేయడానికి ప్రథమ చర్యగా ఐక్యసంఘటనను ఏర్పాటుచేయాలన్న తీర్మానాన్ని జనసంఘం జనరల్ కౌన్సిల్ ఆమోదించిన అనంతరం శ్రీ వాజిపాయ్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఐక్యసంఘటన సమిష్టిగా కనీస కార్యక్రమంతోను, సమస్యా నాయకునితోను పార్లమెంటులో పనిచేయగలదని చెప్పారు.

కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి మీ ఐక్యసంఘటన ఉద్దేశించబడినదా అని విలేఖరి ప్రశ్నించగా తాను అప్పుడే బదిలీతంగా చెప్పజాలనని, కాని తాముంతా కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు.

పార్లమెంటులో ఐక్యసంఘటన ఏర్పడితే సుమారు 15 మంది సభ్యులు ఉండగలరని తాను భావిస్తున్నానన్నారు.

'ఐక్యసంఘటన ఏర్పాటుచేయడం సులభమైన పనికాదు. ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. వాటిని అధిగమించగలమని ఆశిస్తున్నాము అని శ్రీ వాజిపాయ్ పేర్కొన్నారు.

ప్రశ్న : ఐక్యసంఘటన ఏర్పాటుచేయడానికి ఎంతకాలం పడుతుంది ?

వాజిపాయ్ : ఇతర పార్టీల అభిప్రాయంపై ఇది ఆధారపడి ఉంది. దీనిపై మొదట ఆలోచించవలసింది సంస్థా కాంగ్రెసు. సంస్థా కాంగ్రెసు ప్రతిపాదనకు మేము సమాధానం పంపాము. ఇకపై చర్య తీసుకోవలసింది వారే. పార్లమెంటు ఈ నెలలో సమావేశమయ్యేలోగా ఐక్యసంఘటనను ఏర్పాటు చేయడం అసాధ్యమేమీ కాదు. ఇండిపెండెంటీ సభ్యులుకూడా ఐక్యసంఘటనలో చేరవచ్చు.

ముస్లింలీగ్‌నుగాని కమ్యూనిస్టులనుగాని ఈ సంఘటనలో చేర్చుకుంటే మా పార్టీ [illegible] డి.ఎం.కె. గాని, అకాలీదళ్‌గాని చేరమాకు అభ్యంతరంలేదు.

ప్రశ్న : ఇతర పార్టీల నాయకులను మీరు ఎప్పుడు కలుసుకుంటారు ?

సమా : ఇప్పుడు కొత్తగా చొరవ తీసుకునే ప్రశ్నలేదు. సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి., స్వతంత్రపార్టీల వంటి పార్టీలతో సంప్రదింపులు ఇదివరకే ప్రారంభమైనవి.

ఐక్యసంఘటన కనీస సమిష్టి కార్యక్రమంలో రాష్ట్రాల శాసనాలకు అనుగుణంగా భూమిపై పరిమితి విధించే అంశం ఉండాలని పార్టీ కోరుతున్నది. ఇందుకుగాను మేము ముందుగా ఎట్టి షరతులు విధించడం లేదు.

ప్రశ్న : రాజభరణాల సమస్యపై సంస్థా కాంగ్రెసు వైఖరితో మీరు ఏకీభవిస్తారా ?

వాజిపాయ్ : ఈ సమస్యపై మా వైఖరిలో మార్పులేదు. తాము చేయగోరుతున్నదేమంటే నిర్ణయించుకోవలసింది సంస్థా కాంగ్రెసువారే. అయితే ఈ అన్ని సమస్యలపైనా పరస్పర చర్చలు జరుపుకోవాలి.

ఐక్యసంఘటనలోని పార్టీల మధ్య ఎన్నికల పొత్తు విషయమై ఇంకా చర్చ జరుగలేదు. దీనిపై ఏ పార్టీనుంచి ప్రతిపాదన రాలేదు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కేంద్రంలో ఈ ఐక్యసంఘటన స్థాపించడమంటే రాష్ట్రాలలోకూడా వీటిని స్థాపించడమనే అర్థం తీసుకోరాదన్నా వి. ఐక్యసంఘటన కనీస సమిష్టి కార్యక్రమంలో లేని విషయాలు పార్లమెంటులో వస్తే, ఆయా పార్టీలు స్వంత వైఖరి తీసుకోవచ్చునని శ్రీ వాజిపాయ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

—o—

ఉస్మానియాలో ఐ.ఎ ఎస్.కు శిక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 0 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ ఏడాది నుంచి ఐ. ఎ.ఎస్‌కు శిక్షణ యిచ్చే పథకాన్ని ఒకటి ప్రప్రథమంగా ప్రవేశ పెట్టింది.

సివిల్ సర్వీసులో ఆంధ్రప్రదేశ్ కేడర్ ప్రాతినిధ్యాన్ని పెరుగుపరచేందుకు దేశీయాంగ శాఖ ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్న ఈ పథకం క్రింద నిర్బంధ విషయాలలోనూ, ఐచ్ఛిక విషయాలలోనూ కూడా శిక్షణ లభిస్తుంది. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ప్రాతిపదికగా అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది. సెలక్షన్ సంఘానికి విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు అధ్యక్షుడుగా వుంటారు. ఇద్దరు ఐ. ఎ. ఎస్. కార్యదర్శులు విశ్వ విద్యాలయంలో వివిధ శాఖల డీన్‌లు ప్రొఫెసర్లు సభ్యులుగా వుంటారు. భూగర్భశాస్త్రశాఖ అధిపతి ప్రొఫెసర్ వై. జె. రావు ఈ పథకం నిర్వహణాధికారిగా ఉన్నారు.

క్లాసులు వారంలో ఇదురోజులపాటు జరుగుతున్నాయి. ముగ్గురు విద్యార్థినులు సహా 12 మంది విద్యార్థులు ఉన్నారు.

శ్రీమతి గాంధీ మైసూరు పర్యటన

శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

బెంగుళూరు, జూలై 20 : శ్రీమతి ఇందిరా గాంధి మైసూరు రాష్ట్రంలో 'ఇండికేట్' వర్గ నాయకురాలిగా లేదు ప్రధాన మంత్రిగా పర్యటించడం లేదని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్నిక్కడ అన్నారు.

శ్రీ నిజలింగప్ప ఢిల్లీనుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు రాగానే పత్రికలవారితో మాట్లాడుతూ, తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సంస్థా కాంగ్రెసు నాయకులు సమావేశం కానున్నారని, కాంగ్రెసును పునః పటిష్టం చేయడానికి, నిరంకుశం గావ్యవహరిస్తున్న కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ప్రజాస్వామ్య సోషలిస్టు, లౌకిక శక్తుల ఐక్యసంఘటన ఏర్పాటు గురించి చర్చలు జరుగుతాయని చెప్పారు.

భారత్ అంతరంగిక విధానాలలోను,వ్యవహారాలలోను రష్యా జోక్యం అధికం కావడాన్ని శ్రీ నిజలింగప్ప ఖండించారు.



అన్నవర దేవస్థానం ధర్మకర్తల సమావేశంలో అధ్యక్షులుగా నిజామి చబడిన శ్రీ రాజా వత్సవాయి వేంకటకృష్ణంరాజు (ఎం.ఎల్.ఏ) గారు.

సంస్థా కాంగ్రెసు తలపెట్టిన ఫ్రంట్‌లో ఎస్.ఎస్.పి. చేరదు

—ఫెర్నాండెజ్ ప్రకటన

బెంగుళూరు, జులై 20: సంస్థా కాంగ్రెసు తలపెట్టిన ఐక్యసంఘటనలో తమ పార్టీ చేరబోవడం లేదని ఎస్.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ నిన్నిక్కడ ప్రకటించారు.

ఎస్.ఎస్.పి. జాతీయ కార్యవర్గం ఇక్కడ సమావేశం జరుపుతున్నది.

శ్రీ ఫెర్నాండెజ్ సమావేశం ఇంకా పూర్తికాక పూర్వమే బయటకువచ్చి పత్రికల వారితో మాట్లాడుతూ సంస్థా కాంగ్రెసు తలపెట్టిన ఐక్యసంఘటన కేవలం కమ్యూనిస్టులకు వ్యతిరేకమైనట్టిదని, దీనివల్ల ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్న ప్రయోజనం నెరవేరదని ఆయన అన్నారు.

మీరు నిజలింగప్ప కాంగ్రెసు అనకుండా, 'కామరాజ కాంగ్రెసు' అని చెప్పడంలో అర్థమేమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా తాన్నమాట సరి అయినదేనన్నారు.

నిన్న మాపేరంలో ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి. పి.ల విలీనం సమస్యపై కూడా చర్చించాము అన్నారు. (స్వ.వి.)

—:o:—

ప్రధాన మంత్రి బెంగుళూరు రాక

బెంగుళూరు, జులై 20 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి బెంగుళూరు చేరుకున్నారు.

బెంగుళూరు శివారులోని యశ్వంతపూర్ వద్ద శ్రీమతి గాంధికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రభృతులు స్వాగతం చెప్పారు. పెక్కు సంస్థల వారు శ్రీమతి గాంధికి పూలమాలలు వేసి సత్కరించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు తనకు 14 న హైదరాబాదులోని జూబిలీహాల్ లో ఎమర్జెన్సీతో సహకారానికి నిర్వహించిన భారత జాతీయసంఘం 9వ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తున్న దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సభను ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలో సమితులకు కొత్త అధ్యక్షులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20 : ఆంధ్రప్రదేశ్‌లోని 324 పంచాయితీలకు జరిగిన ఎన్నికలలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అధిక భాగం అగ్రకులాలవారే ఎన్నికయ్యారు.

వరంగల్లు జిల్లాలోని ములుగు పంచాయితీ సమితి ఉపాధ్యక్షులుగా శ్రీమతి కె. దమయంతమ్మ పశ్చిమగోదావరి జిల్లాలోని నల్లజర్లగూడెం సమితి ఉపాధ్యక్షులుగా మహమ్మద్ జకరత్ ఎన్నికయ్యారు. పచ్చిపెంట, గజపతినగరం, గురజాల, సామర్లకోట, వెంకటగిరి, ధర్మవరం, తాండూర్, కోదాడ, కోర్లపుర సమితులకు ఎన్నికలు జరగలేదు. గజపతినగరం సమితి ఇటీవలనే ఏర్పడినందున దానికి ఎన్నికలు తరువాత నిర్వహింపబడతాయి. తాండూరు సామర్లకోట, గురజాల, కోదాడ సమితులలో అభ్యర్థి వర్గాలు తగాదాపడి ఎన్నికలు నిర్వహించకుండా అడ్డు తగిలారు. కోల్లాపూర్ సమితిలోని గ్రామ పంచాయితీ ఎన్నికలు హైకోర్టు యిచ్చిన నిలుపుదల ఉత్తర్వు కారణంగా జరగలేదు. వెంకటగిరి, ధర్మవరం, సమితులకు నిన్న ఎన్నికలు జరుగుతవి.

జిల్లాల వారీగా ఆయాసమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిపేర్లు ఈ క్రింద ఇస్తున్నాము.

శ్రీకాకుళం జిల్లా

ఆముదాల వలస సమితి అధ్యక్షులు బి. శంకర నరసింహారావు, ఉపాధ్యక్షులు: ఎస్. సత్యనారాయణరావు, పరవస్సాపేట: సీమ్మారామ నాయుడు, రాధామోహనరావు, పిరిదుపల్లి జి. కృష్ణమూర్తిరాజు, ఆర్. పైడ్రునాయుడు రణస్థలం: వి. శ్రీరాములునాయుడు, జి. సూర్యనారాయణ నాయుడు, సీర్‌మహమ్మద్‌పురం: టి. అక్కలనాయుడు, వి. అప్పారావు. శిక్కలి ఎస్. లోకనాథంనాయుడు, పి. అప్పలస్వామి. మందస: ఎస్. తులసీదాస్, ఎస్. చూడామణి చౌదరి, సర్వకోట: ఎస్. లక్ష్మణదాస్, బి. నారాయణరావు, కోత్తూర్: కె. మోహనరావు ఎం. జగన్నాథరావు, పార్వతీపురం: వి. కోటేశ్వరరావు, పి. పాపినాయుడు, కురుపాం: ఎస్. జోగినాయుడు,భద్రగిరి: నరసింహులనాయుడు జి. లక్ష్మణమూర్తి, సాలూర్: ఎ. సత్యం నాయుడు, బి. నారాయణ, సీతంపేట: వి. ముఖలింగం, కె. నారయ్య, పాలకొండ: పి. సూరప్ప నాయుడు, ఎ. మన్మథరావు, రాజాం: ఎస్. వెంకటరమణ, వి. శ్రీరాములు., పిరిపట్నం: పి. రాజశేఖరం, జి. జగ్గినాయుడు, బొబ్బిలి జి. శివరాంనాయుడు, ఎం. పాతినాయుడు.

విశాఖపట్నం

పెందుర్తి: పి. సెట్టి అప్పలనరసింహం., పి. చోళక., నుబ్బవరం: ఎస్. చిన్నప్పలనాయుడు. పైడ్రవరసింహం., కసింకోట: ఎం.రామచంద్రరాజు., కె. రామకోగినాయుడు, భీమునిపట్నం: రాజాసాగివద్దనాథరాజు, భోగాపురం: కె. అప్పలస్వామి, పి. నారాయణ., నెల్లిమర్ల: దంతులూరినన్నాసి వెంకటరమారాజు, పైడ్రవెంకునాయుడు., గంట్యాడ: యు. అప్పలసూర్యనారాయణరాజు, ఎస్. శ్రీరాములు, శృంగవరపుకోట: ఎస్. సింహాద్రి, డి. రామమూర్తి

విలియంపేట: జె. అప్పలస్వామి వి. చిన వెంకటరాములు., రాలికమతం: జి. కె.నాయుడు డి. వెంకటరమణ., కొత్తపాడు: ఎ. సత్యన్నాదినారాయణమూర్తి, బి. సూర్యనారాయణ, మాడుగులు: ఎం. ఆదినాయుడు., అరకు: ఎల్. బి. దిక్కు, టి. బింగసి., అనంతగిరి: డి.సన్యాసి దొర, డి. సమ్మిబాబు. గంపరాలు: ఎం. రాజయ్య పడాల్, అడపా గంగనాయుడు,పాడేరు: జి. అప్పలనాయుడు, బి. బోదంరాజు., చింతపల్లి: బి. స్వామిరాజుపడాల్, కె. లక్ష్మణరావు, కోయ్యూరు: కె. రామప్పపడాల్, ఎం. చిన్నయమ్మ, నరసింపట్నం: కె. వెంకటరావు, సెట్టి పాతరాజు., కొటూరట్ల: రాజాసాగి సీతారామరాజు., ఎం. సన్యాసిరాజు., ఎంమంచిలి: వి. సన్యాసినాయుడు., కె. సత్యనారాయణ., నక్కపల్లి: కె.సీతారామరాజు, వి.వెంకటకృష్ణంరాజు.

తూర్పుగోదావరిజిల్లా

తాళ్ళరేవు: ఎం. వీరయ్యచౌదరి., శ్రీ కె. సూరపాత్రుడు., పిఠాపురం: సత్యనారాయణమూర్తి., ఎస్. అప్పల వీరవెంకట సుబ్బరాజు., పిగన్నవరం: ఇ. వి. సత్యనారాయణమూర్తి, పి. సుబ్బరాజు., ముమ్మిడివరం: చిరంజీవిరాజు, ఉరప్ వెంకటరాజు, హెచ్. వీరయ్య. అమలాపురం: ఎస్. కుక్కుటేశ్వరరావు, డి.వి.వి. నరసింహారావు., రాజోలు: పి. భీమరాజు., పి. సూర్యనారాయణ., రాజానగరం: ఎం. హెచ్. భీమరాజు, ఎ. వెంకరాజు., కోరుకొండ: కె. తమ్మయ్య, ఎ. రామారావు., రాయవరం: వి. సట్టాబిరామన్న, జి. వెంకటరెడ్డి., కపిలేశ్వరపురం: ఎస్. పి. బి. కె. సత్యనారాయణ, ఎస్. రామారావు., రామచంద్రపురం: కె. నరసింహదొర., కె. పరిమిరెడ్డి., రంగంపేట: వి. లక్ష్మీపతిరావు., వి. సత్తిరాజు., పెద్దాపురం: సి. రాజారావు., ఎస్. కామేశ్వరరావు., శంఖవరం: పి. వి. నరసింహారావు, ఆర్.ఎమముల చెన్నయ్య దొర., అన్నవరం: బి. వెంకట జగన్నాథరాజు., అడ్డతీగల: సి. వీరరాజు., రాజామధువేటిశేఖర భూపతిదేవ్., రాజకొమ్మంగి: వి. మాణిక్యం పై. వీరభద్రరావు

పశ్చిమగోదావరిజిల్లా

భీమవరం: వి. బంగారయ్య., పెదపాడు జి. చిదకనకయ్య., కె. సీతారామాంజనేయులు చింతలపూడి: ఎం.సత్యనారాయణమూర్తి., రావు మాధవరావు., నల్లజర్ల: కె. శ్రీనివాసరావు, గణపవరం: జె. వెంకటరామయ్య, డి. వెంకట రామన్న., నమ్మిగూడెం: ఎం. కృష్ణారావు, మహమ్మద్‌జకరియా, గోపాలపురం: ఎ. సర్వారాయుడు., ఎం. శేషారావు., సిరవలి: ఎం. మృత్యుంజయరావు., ఎ. భాస్కరరావు., పెనుమంట్రం: ఎం. భావరాజు., ఎస్. శ్రీరామరెడ్డి కొయ్యలగూడెం: పి. సూర్యచంద్రరావు, కె. సత్యనారాయణ., బుట్టయ్యగూడెం: ఎం. లక్ష్మణరావు పోలవరం: సి. విశ్వనాథరెడ్డి., నారాయణస్వామి., మొగుల్తూర్: సి. సత్యనారాయణమూర్తి., కె. వెంకటశేషయ్య., పాడూరు: ఎ. సత్యనారాయణరాజు., వి. చిన్న వెంకటస్వామినాయుడు., ఆకివీడు: పి. వి. ఎల్. తిమ్మరాజు, ఆర్. సీతారామరాజు విస్సాకోడూరు: వై. వెంకటరామరాజు., వై. పాలిసెట్టి.

కృష్ణా జిల్లా

బందరు: బి. వాయునందనరావు., వి. నాగేశ్వరరావు, బంటుమిల్లి: పమిడేశ్వరరావు., ఎస్. కోటినూర్యప్రకాశరావు., మొవ్వ: పి. శ్రీరామమోహనరావు., టి. కుమారస్వామి., మాజీవీడు: పి. కుటుంబరావు., తిరు ఊర్: కె. ప్రాణవీరరాఘవరావు., వి. శేషగిరిరావు., విస్సన్నపేట: జి. సత్యనారాయణరెడ్డి., పి. వెంకటేశ్వరరావు., గన్నవరం: డాక్టర్. సి. ఎల్. రాయుడు., పి. బుచ్చయ్య., ఉయ్యూరు: కె. రామమోహనరావు., వై. వెంకటేశ్వరరావు. కైకలూరు: ఎస్. వెంకటనరసింహారాజు., ఎం. భాస్కరరావు నందిగామ: ఎం. వెంకటేశ్వరరావు., కంచికచర్ల: సి. వెంకటేశ్వరరావు, డి. నరసింహారావు., చిల్లకల్లు: టి. రాధాకృష్ణమూర్తి వి. మంజుశ్రీ మైలవరం: కె. భాస్కరరావు, జి. రామచంద్రరావు., కంపాడు: పిడికిటి మాధవరావు.

గుంటూరు జిల్లా

తాడికొండ— పి. అప్పారావు, ఎ.శ్రీహరిరావు మంగళగిరి— జి. గంగాధరరెడ్డి, ఎస్. రామకృష్ణయ్య, రాజాపాలెం— వై. నాగిరెడ్డి వి. శేషయ్య. పిరంగిపురం — వి. కోటిరెడ్డి ఎం. నాగేశ్వరరావు. త్యాట్లూర్— ఎస్. హనుమంతరావు, ఎం. వెంకటస్వామి. తెనాలి— ఎం. సత్యనారాయణ, ఎస్.రాధాకృష్ణరెడ్డి. అమృతలూర్— డి. రామమోహనరావు, కె. వెంకటకోటేశ్వరరావు. పల్లపట్ల— కృష్ణమూర్తి ఎస్. వెంకటరామయ్య. పొన్నూర్— ఎస్. సుబ్బారావు, మాచెర్ల— జె. నాగిరెడ్డి, ఇ. చెన్నయ్య. పిడుగురాళ్ల— ఎస్. ఆంజనేయులు రెడ్డి, ఎ. వెంకటేశ్వర్లు, వినుకొండ— కె. ఆదిశేషయ్య, బి. పుల్లారెడ్డి. ఇపూర్— వి. వెంకటరెడ్డి, పి. వెంకటేశ్వర్లు.

ఒంగోలు జిల్లా

ఒంగోలు— పి. చంద్రయ్య, జె. సంపత్ రెడ్డి. మద్దిపాడు— ఎం. పున్నయ్యచౌదరి ఎస్. వెంకటరెడ్డి, కొరిపపాడు— ఎం. రామచంద్రారెడ్డి, ఎం. సుబ్బారావు. పరుచూరు— సూర్యనారాయణ, కె. తిరుపతిరాయుడు. చేటపాలెం రాండా రామస్వామిరెడ్డి. సంతమాగులూర్— సి. వీరయ్య, బి. వెంకటనరసింహారెడ్డి. ఉలవపాడు— యు. రంగారావు, బి. వెంకటసుబ్బయ్యచౌదరి. ఉలవపాడు— జి. తిరుపతినాయుడు, వై. నాగయ్య. పెడిలి— ఎస్. కోసిరెడ్డి, వి. చినయోగిరెడ్డి, అర్లపాడు— జి. వెంకటరెడ్డి, తాళ్లూరు— డి.వి. రామరెడ్డి, ఎం. వెంకయ్య. కర్నూర్—బపోబురెడ్డి, కె.పి. కొండారెడ్డి. ఎర్రగొండపాలెం— వి. కోటయ్య, ఒంగోలు వెంకటరెడ్డి. గిద్దలూరు— ఎం. భాస్కరరెడ్డి, పొన్నవారిపేట— సి. వెంకటశేషయ్య.

సమగ్ర విద్యాభివృద్ధికి నిర్విరామ కృషి

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 20 :

దేశంలో సమగ్రమైన విద్యాభివృద్ధికి బాధ్యతతో నిర్విరామంగా కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి మవులాంకర్ ఆడిటోరియంలో అంతర్జాతీయ విద్యా సంవత్సరం ఉత్సవాలకు రాష్ట్రపతి మొట్ట ప్రారంభోత్సవం చేశారు.

సమితి సర్వసభ్య సమావేశంవారి విజ్ఞప్తి ననుసరించి భారత్ ఈ ఉత్సవాన్ని జరుపుతున్నది.

అంతర్జాతీయ విద్యా సంవత్సరంకోసం రూపొందించే జాతీయ విద్యా కార్యక్రమాల అమలులో కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించవలసిందిగా రాష్ట్రపతి విజ్ఞప్తిచేశారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సభలో లేనందున వారి స్వాగతోపన్యాసం సహాయ మంత్రి శ్రీ భక్తదర్శన్ చదివారు.

ఉపాధ్యాయులు విద్యార్థులు, తలిదండ్రులు ముందు చూపుతో కూడిన వైఖరిని వృద్ధి పరచుకోవడమే అంతర్జాతీయ విద్యా సంవత్సర కార్యక్రమాలకు ప్రధానాంశం అని అందు పేర్కొన్నారు.

విద్యా విషయకంగా తమ ప్రస్తుత పరిస్థితిని తమ విధానంలోని లోటుపాటులను సమీక్షించుకోవలసిందిగా దేశాలను కోరడం ఈ అంతర్జాతీయ విద్యా సంవత్సర లక్ష్యంగా శ్రీ గిరి పేర్కొన్నారు. సమగ్ర విద్యాభివృద్ధికి పథకం రచించుకోవాలన్నారు. దాని అమలుకు నిర్విరామ కృషి జరుగాలి.

అని దేశాలు ఈ కృషి చేస్తున్నాయి. భారత్ కూడా ఈ కృషి చేయనలసి ఉందనారు.

విద్యా రంగంలో పెరిగిన సంక్లిష్టతపై దృష్టి మరల్చడానికి సమితి ఈ సంవత్సరం ఈ కార్యక్రమాని రూపొందించింది. దాదాపు ప్రతిదేశంలోను ఈ సంక్లిష్టం పెరిగిందని శ్రీ గిరి అన్నారు.

అందరికీ పని, అందరికీ ప్రశాంత జీవనం అవసరమని ఆయన అన్నారు. విద్యా పునరుజ్జీవనం ద్వారా పని, శాంతిలను సమకూర్చవచ్చునన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, సమితి విద్య, సాంస్కృతిక సంస్థ ఈ కార్యక్రమంలో చేతులు కలిపి పని చేయగలవన్న ఆశాభావాని వ్యక్తపరచారు.

ప్రస్తుతంగల విద్య విధానంపై నిస్పృహ అంతటా గలదన్నారు.

—:o:—

మంథార్‌లో సిమెంటు ఫ్యాక్టరీ

పని ప్రారంభం

రాయపూర్, జులై 20 కేంద్ర ఆధ్వర్యంలోగల భారత సిమెంటు సంస్థ తాలూకు మొదటి సిమెంటు ఫ్యాక్టరీ మంథార్‌లో పని చేయడం నిన్న ప్రారంభించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామచరణ శుక్ల ప్రారంభోత్సవం చేశారు.

సాలుకు రెండు లక్షల టన్నుల పోర్ట్‌లాండు సిమెంటును ఈ కర్మాగారం తయారు చేయగలుగుతుంది. ఈ కర్మాగారం నెలకొల్పడానికి వాటుగు కోట్ల డెబ్బయి అయిదు లక్షల రూపాయలు అయింది.

కేంద్ర కంపెనీ వ్యవహారాలమంత్రి శ్రీ రఘువాధరెడ్డి ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. పరిసర గ్రామాలనుంచి అనేక మంది ఈ ఉత్సవానికి హాజరైనారు.

జంట నగరాల అభివృద్ధి

సాలుకు కోటి రూపాయలు కావాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 20: న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన సన్నాహాలలో ఒక అభివృద్ధి సంస్థను నియమించాలని రాష్ట్రప్రభుత్వానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘంవారు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం జనాభా పెరుగుతున్న దృష్ట్యా అవసరాల కోసం కార్పొరేషన్‌కు సాలుకు కోటి రూపాయల గ్రాంటు మంజూరు చేయాలన్నారు.

స్థాయి సంఘం అధ్యక్షులు శ్రీ సయ్యద్ రహమత్ అలీ పత్రికా విలేఖరుల గోష్ఠి జరిపారు.

తమ హయాంలో రు. 76.46 లక్షలకు సంబంధించిన కట్టడపు పనులను చేయించడం జరిగిందన్నారు. నగరంలో రోడ్లు వేయడం, మురుగుపారుదల ఏర్పాట్లు, మురుగు దొడ్లు వగైరా ఏర్పాట్లు, కమ్యూనిటీ హాళ్లు, శిశుసంక్షేమ కేంద్రాల ఏర్పాటు ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం 200 పీటీస్టాండులు ఏర్పాటు మొదలయినవి అందు ఉన్నాయి మంచినీటి సరఫరా కోసం అయిదు లారీలు భరీదు చేయడం వంటివికూడా అందున్నాయి.

కార్పొరేషన్ సిబ్బంది జీతాల ప్రయోజనం కోసం రు.25 వేలు కేటాయించారు.

—o—

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి శ్రీధరరెడ్డి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 20 రక్షణ చేయబడిన పోటీ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీధరరెడ్డి శ్రీ శామ్యూల్ జయకుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయపు మిన్నెసోటా విద్యార్థుల మార్గదర్శి కార్యక్రమం క్రింద అమెరికాలోని మిన్నెసోటా పోలిస్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యా ఎన్నికయ్యారు. వీరు ఇద్దరు ఉస్మానియా విశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుయేట్లు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరి

స్థల నిర్ణయానికి సంఘం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 20: ఉక్కు ఫ్యాక్టరీ స్థలం ఎన్నిక చేసేసంఘం విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి తగిన స్థలాలను మొదట ఆరుగురిలో పరిశీలించారు. సంఘ సభ్యులు, రాష్ట్ర పరిశ్రమ అధికారులు వివిధము లయిన స్థలాలను సందర్శించారు.

గంగవరం సమీపంలో దిబ్బవానిపాలెం, జాలరిపేటలు మధ్యగల బాంచెరువు ప్రాంతం కశింకోట, అగనంపూడి, పరవాడ ప్రాంతాలను చూచారు. గాజువాక ప్రాంతంనుంచి బయలుదేరి చూచారు. అభ్యర్థించిన 50 వేల ఎకరాలలో 21 వేలు ప్రభుత్వానికి చెందినవి. ఉక్కు ఫ్యాక్టరీకి నిదమిదివేల ఎకరాలు కావలసి ఉంటుంది.

తీరానికి సాధ్యమైనంత దగ్గరగా స్థల నిర్ణయం చేయవలసి అవసరం కలదని చర్చలలో తేలింది. వారి వెంట పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం పరిశీలించుచుండు ఉన్నారు. బాలచెరువు ప్రాంతాన్ని ఎన్నిక చేయవ సిందిగా అయనవారిని కోరారు. స్థల విషయం చర్చించడానికి సంఘంవారు ముఖ్యమంత్రిని ప్రభుత్వం అధికారులను హైదరాబాద్‌లో కలుస్తారు.

ప్రారంభంలో ఫ్యాక్టరి 15 లక్షల టన్నుల ఉత్పత్తి చేయగలిగి ఉంటుందని ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. అది తరువాత 40 లక్షల టన్నులసామర్థ్యం రూపొందుతు ది. 16 వేల నుంచి 20 వేల మందికి ఉపాధి లభిస్తుంది.

భద్రతకు మరియు రక్షణకు సమ్మోక మైనది

ఇంపీరియల్ ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిస్టర్డ్)

(63, నూరి బిల్డింగ్స్, 1 అంతస్తు, జి. సి. రోడ్, బెంగుళూరు—2.)

డిపాజిట్లు యీ క్రింది విధముగా అంగీకరింపబడును

వడ్డీ రేట్లు :

3 నుండి 6 నెలల వరకు	....	10%
6 నుండి 12 నెలల వరకు	....	11%
12 నుండి 24 నెలల వరకు	....	13%
2 యేండ్లు & అంతకుపైన	....	14%

ధర్మాదాయ మరియు విద్యా సంస్థలకు 1% అదనం.

పారిశ్రామికుల మరియు వ్యవసాయదారుల సంస్థ.

బి. విశ్వేశ్వరయ్య బి.ఏ. వ్యాపార సలహాదారు | డి వేణుగోపాల్ బి.కాం., కే రాజన్న, మేనేజింగ్ పార్టనర్లు

రు. 500 గెలుపొందండి

టి. జి. లక్ష్మయ్య సెట్టి & సన్స్, ఆదోని (ఎ.పి) వారి వనస్పతికి "ట్రేడ్ నేమ్" సూచించి పై మొత్తం గెలుపొందండి

టి. జి. లక్ష్మయ్య సన్స్ ఆదోని (ఏ పి.) వారి వనస్పతికి "ట్రేడ్ నేమ్" సూచనలను కోరుచున్నారు. ఈ పేరు యివ్వబడు సలహాలు యే భాషలోనైనా ఉండవచ్చు. కాని నాలుగు అక్షరాలకు మించియుండరాదు. ఒక వ్యక్తి యెన్ని పేర్లనైనా పంపవచ్చు. కాని ఒక కవరులో ఆరు పేర్లకు పైగా పంపరాదు.

కంపెనీ వారు తమ వనస్పతికి "బ్రాండ్ నేమ్"గా యెన్నుకొన్న పేరు సూచించిన వ్యక్తికి రు. 500/- బహుమతిగా యివ్వబడును. ఇందులో పోటీ ఎచ్చినప్పుడు యెన్నుకొన్న పేరును ముందు సూచించిన వారికి రు. 500/- బహుమతి యిస్తూ, యితరులకు తగిన విధముగా కన్సోలేషన్ బహుమతులు యివ్వబడును.

ఎంట్రీలు అందుకొనుటకు కడపటి తేది 31-7-70.

మా రెటర్ధరలు

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, జులై 20:
శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

తెల్ల జొన్నలు	75—95
చిట్టి జొన్నలు	70—75
పచ్చ జొన్నలు	65—66
పసుపు	320—340
కందులు	110—120
ఎర్రకందులు	100—105
పెసలు	100—113
మినపపప్పులు	100—106
శనగలు	105—106
ఉలవలు	45—46
పొద్దుపట్టు	38—65
పత్తిగింజ	65—66
తంబిదలు	49—52
పొట్టుజొన్నలు	66—68
నిల్వ	450—510
ఎంతపండు	180—250
యెర్రిగడ్డ	160—190
అల్లగడ్డ	30—36
బోధపప్పులు	100—110
కందిపప్పులు	144—145
మద్దులు	250—290
ఇలాతి పలకలు —పెద్దది	250—260
అముదాలు	140—142
పెద్ద కందిపప్పు	168—170
చిన్న కందిపప్పు	150—160
మినప పప్పు	145—148
పెసర పప్పు	147—148
పెసగపప్పు	118—122
పిరిశనగపప్పు	126—128
ధనియాలు	235—250
ఇలాతికాయ	140—145

వెండి ధరలు:

నుమ్రదాల రాఘవులుగారి చంద్రయ్య

1. వెండిధర 1 కిలో 490—00
2. వెండిధర 99గ్రాములు 4—95

మద్రాసు మార్కెట్

మద్రాస్, జులై 20:

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	515—00
వెండి చిల్లర ధర 99 గ్రాం.	5—25
లోకల్ సిల్వర్ కిలోగ్రాం	505—00

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగా	12—00
పగల బంగారం 22 క్యారెట్లు	
1 గ్రాం చిల్లరగా	18—25
24 క్యారెట్‌లు శుద్ధ బంగారం	
10 గ్రాములు	184—50

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగి వద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు	
టోకు ధర (నామినల్)	475—00
అమ్మకం అవన్నదవం	
చిల్లర ధర కిలో 1 కి	5—15

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాంలు

కొత్త వేసవికాలపువంట	187—00

ఆముదం

100 కిలోగ్రాంలు

చిల్లర ధర	355—00
టోకు ధర	340—00

సేలం—లోటస్ స్పెన్ బ్రాండ్
16.05 కిలోగ్రాంలు

టిన్ను 1 కి	55—50

కొబ్బరినూనె

క్వాలిటీ యం. యస్. వాల్
ఎం. ఎస్. 16—06 కి.గ్రా 123—00

వేరుశెనగపిండి

70 కిలోగ్రాముల బస్తా

డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ	48—00

నువ్వుల నూనె

అగ్‌మార్క్ 17కిలోగ్రాం	80—00
చిల్లర ధర 1 కి గ్రా.	5—40

పందదార

(100 కిలోగ్రాములు)

వోపెన్ మార్కెట్ ధర	172—00 టు 174—00

కస్తూరి జయరావు మృతి

రాజోలు, జులై 20: తొలి ఏకాదశి పర్వదినాన రాజోలు అక్టింగ్ కరణం శ్రీ కస్తూరి జయరావు శివాలయములో దేవుని దర్శించుకొని ప్రసాదము స్వీకరించి మండపములో గల గంటను కొట్టుచు అక్కడికక్కడే అకస్మాత్తుగా మరణించారు. వీరికి ఐదుగురు పిల్లలు భార్య వున్నారు. వయస్సు 56 సంవత్సరములు. (స్వ. వి.)

గుంటూరులో 19న జరిగిన రైతు సదస్సులో జీవన్యాసిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య. ఎడమ వైపున్న వారు రిజర్వు బ్యాంకు ఉన్న తాధికారి శ్రీ గులాంగౌసు

జాతీయ భావ అవగాహనకు ప్రాథమిక విద్యలో అవకాశం

జాతీయస్థాయి సమావేశంలో సూచన

న్యూఢిల్లీ, జులై 20: దేశానికి చెందిన వారమని ప్రపంచానికి సంబంధించిన వారమని పిల్లలు అవగాహన చేసుకునేటందుకు దోహదించే రీతి ప్రాథమిక విద్యాబోధన కనీస కార్యక్రమం వుండాలని యిటీవల ఆరురోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి సమావేశం సూచించింది.

ఈ జాతీయ సమావేశంచే 18సూచనలు చేసింది. జాతీయ విద్యా పరిశోధనా, శిక్షణా సంస్థలు వారి ఆధ్వర్యాన యీ సమావేశం జరిగింది. ఈ సూచనలపై తుది నిర్ణయం తీసుకొనడానికి ముందు విద్యారంగంలో కృషి చేస్తున్న నిపుణుల అభిప్రాయాలు తీసుకోడం జరుగుతుంది.

రాష్ట్రాల విద్యాశాఖల సహాయం, ఉపాధ్యాయ వర్గాల సహకారం యీ సూచనల అమలుకు తీసుకొని అవసరమైతే ప్రత్యేకంగా ఒక సంఘాన్ని కూడా వేయటం జరుగుతుంది.

ప్రాథమిక విద్యా కార్యక్రమ లక్ష్యాలలో ముఖ్యమైనవి: జాతీయ భావాలకు ప్రపంచత్వానికి విద్యార్థులలో నాంది పలకాలి. ఏకత్వంలో భిన్నత్వాన్ని భిన్నత్వంలో ఏకత్వాని పర్శించకలిగే వైఖరి వారికి కలగాలి.

బాడ్మింటన్ సింగిల్స్ సెమీఫైనల్స్‌లో భారత్

కామన్వెల్త్ క్రీడల రెండవరోజు విశేషాలు

ఎడింబరో, జులై 20: కామన్వెల్త్ బాడ్మింటన్ పురుషుల సింగిల్స్ పోటీలో భారతీయ ఆటగాడు సురేష్‌గోయల్ మాతృదేశానికి బంగారు లేదా వెండి పతకంతో తిరిగి రాగల సూచనలు కనిపిస్తున్నాయి.

సురేష్‌గోయల్‌కు ప్రత్యర్థులు కాగల మలేషియా అగ్రస్థాయి బాడ్మింటన్ ఆటగాండ్రు యిరువురూ అమితాశ్చర్యకరంగా క్వార్టర్‌ఫైనల్స్‌లో వోడిపోయారు. మరో క్వార్టర్ ఫైనల్స్‌లో సురేష్ గోయల్ సెమీ ఫైనల్స్‌కుచేరుకున్నాడు.గోయల్‌కుప్రత్యర్థిగా సెమి ఫైనల్స్‌లో కెనడా ఆటగాడు జేమ్స్ పాల్సన్ వచ్చాడు. సురేష్‌గోయల్ ఫైనల్స్‌కు రావటం ఖాయమని పరిశీలకుల అంచనా. సురేష్ గోయల్ కెనడాకు చెందిన బ్రాన్ పాల్లిన్‌ను 16—18, 15—3 గేముల తో వోడించాడు. జేమ్స్‌పాల్సన్ (కెనడా) న్యూజిలాండ్‌కు చెందిన రిచర్డ్‌పర్సర్‌ను 15—9, 15—8 గేముల తో వోడించాడు. అయితే డబుల్స్‌లో భారతీయ జంటలు క్వార్టర్ ఫైనల్స్ దాకా ఘనంగా వచ్చినా వీరి పోయారు.

సురేష్ గోయల్ పరిమ్‌భాటియాలు మలేషియా జంట టాన్, టాన్‌వాంలపై వోడిపోయారు. రామేష్‌ఘోష్, దివూఘోష్ కెనడా జంట పై వోడిపోయారు.

స్త్రీల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఇంగ్లండుకు చెందిన మార్గరెట్ బెస్‌గిల్లన్ ఫీన్‌లు ఆస్ట్రేలియా, మలేషియాలను ఆ వరుసలో వోడించి సెమీ ఫైనల్స్‌కు వచ్చారు.

ఇంగ్లండు ఆటగాండ్రు పురుషులు సింగిల్స్ బాడ్మింటన్‌పోటీలో మలేసియా ఆటగాండ్రను వోడించి అంచనాలను తలక్రిందులు చేశారు.

స్త్రీల బాడ్మింటన్ డబుల్స్‌లో మలేషియాకు చెందిన సిల్వియాటాన్, సిల్వియా ఎన్‌గ్‌లు కెనడాకు చెందిన ఆలిసన్‌రిడ్జ్‌వే జూడిత్ రోల్లిన్‌లపై గెలుపొందారు.

——:o:——

బ్యాంకుల తొలి డైరెక్టర్ల బోర్డులు

(3 వ పేజీ తరువాయి)

కె. సి. బారువా (అస్సాం స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు—షిల్లాంగు) రివరెండ్ జోయల్ లార్కా (సమాజ కార్యకర్త— రాంచి), యస్. కె. సేన్ గుప్తా గౌన్ (రిజర్వు బ్యాంకు), ఇ. యస్. ఘోష్ (ఆర్థిక శాఖ)

దేనా బ్యాంకు

శ్రీయుతులు ఆర్. ఎ. గుల్‌మొహమ్మద్ (కస్టోడియన్), యం. పి. చితాలె (వార్టర్డ్ అకౌంటెంట్— బొంబాయి,) కృష్ణరావు (బర్నరిస్టు—బొంబాయి), సూర్యకాంత్‌పరీక్ (లఘు పారిశ్రామికుడు, అహమ్మదాబాదు), వి. వి. దివాతియా (రిజర్వు బ్యాంకు), ఎస్. ఎం. కేల్కార్ (ఆర్థికశాఖ).

సిండికేట్ బ్యాంకు

శ్రీయుతులు కె. కె. పాయ్ (కస్టోడియన్) బి. కె. కపూర్, డా. ఎం. హెచ్. మహమ్మద్ (మెడికల్ ప్రాక్టీషనరు— దక్షిణ కనరా జిల్లా) స్వామినాథరెడ్డి (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు హైదరాబాదు), వి. వి. భట్ (రిజర్వుబ్యాంకు) కె. రామమూర్తి (ఆర్థికశాఖ).

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీయుతులు పి. ఎన్. గుప్తా (కస్టోడియన్), కె. హెచ్. పరీవ్, పి. కె. సదానందన్, హెచ్. యం. త్రివేది (అనుపారిశ్రామికుడు) డి. పి. గుప్త (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా — మేనేజరు, బొంబాయి), పి. కె. కపుర్ (ఆర్థికశాఖ).

అలహాబాద్ బ్యాంకు

శ్రీయుతులు బి. కె. ముఖర్జీ (కస్టోడియన్) ఎం. ఆర్. రాయ్ (పశ్చిమ బెంగాల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ — కలకత్తా), ఎస్. ఎస్. శ్రీవాస్తవ, డా. ఎం. ఏ. జహీర్ (బెనారస్ హిందూ యూనివర్సిటీ), టి. తివారీ (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజరు — కలకత్తా), ఎస్. సేతురామన్ (ఆర్థికశాఖ)

ఇండియన్ బ్యాంకు

శ్రీయుతులు జి. లక్ష్మీనారాయణన్, (కస్టోడియన్), ఎం. ఏ. కమ్రుద్దీన్ (లఘు పారిశ్రామికుడు — పాలఘాట్), పి. కృష్ణస్వామి (విద్యుత్ పరికరాల ఉత్పత్తి దారు — మద్రాసు), డా. డి. నటరాజన్ (ఆర్థిక వేత్త, మద్రాసు), కె. ఎస్. చక్రపాణి (రిజర్వుబ్యాంక్) యం. జి. బాలసుబ్రహ్మణ్యం (ఆర్థికశాఖ)

ఇండియన్ వోవర్‌సీస్ బ్యాంకు

శ్రీయుతులు ఆర్. ఎస్. చెట్టూర్ (కస్టోడియన్), జోసన్ చికోలా (వ్యాపారస్తులు — కొచ్చిన్), యస్. బి. ప్రసాద్ (ఇంజనీరు — హైదరాబాదు), ఎం. కె. రాజు (మద్రాసు), కుమారి ఎం. త్యాగరాజన్ (రిజర్వు బ్యాంకు), ఎం. జి. బాలసుబ్రహ్మణ్యన్ (ఆర్థికశాఖ)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

శ్రీయుతులు సి. వి. జోగ్ (కస్టోడియన్) డా. వి. ఎస్. వ్యాస్ (సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం — వల్లభ్ విద్యానగర్) డా. కె. ఎస్. యువాల్కార్ (లఘు పారిశ్రామికుడు—నాగపూర్), ఇ. బి. జిబుగ్గి (రిజర్వు బ్యాంకు) డా. ఆర్. ఎస్. పేవార్ (ఆర్థికశాఖ)

శ్రీ ఉపేంద్ర ఆచార్య మృతి

వారణాసి, జులై 20: ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ల బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రఆచార్య ఈ ఉదయం ఇక్కడ మరణించారు.

శ్రీ ఆచార్య వయస్సు 65 సంవత్సరాలు. మ్యాన్ మేనర్ అండ్ పబ్లిసిటీ సంస్థకు ఆయన మేనేజింగ్ డైరెక్టర్ కూడాను. (పాట్నా నుంచి వెలువడే ది ఇండియన్ నేషన్, అర్యావర్త్ అనే దినపత్రికల ప్రచురణకర్త).

శ్రీ ఆచార్య కొంతకాలంగా పాట్నాలో అస్వస్థులుగా ఉన్నారు. కుమారులు, భార్య ఆయనను ఇక్కడకు తీసుకువచ్చారు.

ఈ ఉదయం 7 గంటలకు శ్రీ ఆచార్యను ఆస్పత్రికి తీసుకువెడుతూండగా దారిలో మరణించారు.

ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

S. E. R. M. జూనియర్ కళాశాల, గుడ్లవల్లేరు.

పాత విద్యార్థులకు విజ్ఞప్తి

మన జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలగా ప్రారంభింపబడి, గుడ్లవల్లేరు మరియు పరిసర గ్రామముల బాలబాలికలకు సేవ చేయుటలో ఇరువది ఐదు సంవత్సరములు నిండిన సందర్భమున అక్టోబరు 1, 2 వ తేదీలలో రజతోత్సవములు జరుపబడుచున్నవని తెలుపుటకు సంతోషించుచున్నాను.

ఈ సందర్భమున, ఈ విద్యాలయ పాతవిద్యార్థులు అందరు తమ అడ్రసులు పంపుతూ రూ. 5/— లు సభ్యత్వ రుసుము చెల్లించి పాత విద్యార్థి సంఘ సభ్యులుగా చేరి రజతోత్సవ నిధి వసూళ్లలో ఉత్సాహంగా పాల్గొని, రజతోత్సవ కార్యక్రమములను జయప్రదము గావింప ప్రార్థన.

N. B: అక్టోబరు 2 వ తేదీన ప్రముఖ సినిమా నటీనటులు నాటక ప్రదర్శన లిచ్చుటకు అంగీకరించినారు

గుడ్లవల్లేరు
ది 20—7—70

వ. జగన్మోహనరావు,
కరస్పాండెంట్, (పాత విద్యార్థి)

అవును, అది నిజం!
స్పెన్సర్‌వారి
మినీ కొరోనా
ఒక మంచిరకం సిగరెట్టుకన్నా తక్కువ ఖరీదవుతాయి
ఇదే స్థాయి ధరలో ఇంకా; డిన్‌హిల్ విఫ్‌లు మరియు ఓరియంటల్‌లు
16 మాత్రమే

"మా రేడియోలను మేము ఎంత చిన్నవిగా చేస్తే, అవి అంత సున్నితంగా తయారవుతున్నాయి" అంటున్నారు బుష్ సాంకేతిక నిపుణులు.
"దృష్టాంతమా?

బుష్ బ్యాటిటోన్

...మార్కెట్లో లభిస్తున్న వాటన్నిటిలో మిక్కిలి చిన్న 3 బాండుల ట్రాన్సిస్టరు. అయిదు అత్యంత ప్రాధాన్య లక్షణాలు కలిగియున్నది. ఏ ఇతర 3 బాండుల సెట్టు దీనికి సాటిరాదు!"

1 దాదా ట్రాన్సిస్టర్లకు మామూలుగా ఒకే పరిధులు ఉంటుంది. పెద్దెల్ లార్జ్ మెడలు అండ్ పరిధులు వరకు. లోపల అమర్చిన సంపూర్ణమైన పరిధుల్ విధానం బుష్ బ్యాటిటోన్‌లో ఉంది. యదార్థంగా, దాని 3 బాండులను, ఒక్కొక్కటి దాదాపు ఒక్కొక్కటి పొడవు, మూడు వేరు వేరు పరిధుల్ తున్నాయి. పని చేయటంలో, ఈ ఏర్పాటు వలన కలిగిన వ్యత్యాసం మిక్కిలి ఆశ్చర్యకరం.

2 ఇతర 3 బాండుల ట్రాన్సిస్టర్లలో ఉన్న వాటిలో అన్నిటికన్న ఎక్కువ వెడల్పుగల బ్యూనింగ్ స్కేల్ కన్న, బుష్ బ్యాటిటోన్‌లోని బ్యూనింగ్ స్కేల్ 20 మిల్లీ మీటర్ల వెడల్పు ఎక్కువ. దీనివలన బ్యూనింగ్‌లో కలిగిన వ్యత్యాసం మిక్కిలి అద్భుతం.

3 మార్కెట్లో లభిస్తున్న ఇతర 3 బాండుల ట్రాన్సిస్టర్లు అన్నీ ఆరు బ్యాటరీ సెల్సు ఉపయోగిస్తాయి. బుష్ బ్యాటిటోన్ నాలుగు మాత్రమే ఉపయోగిస్తుంది! దీని వలన పొదుపుతో కలిగిన వ్యత్యాసం అద్భుతం!

4 బుష్ బ్యాటిటోన్‌లో 12 సెంటిమీటర్ స్పీకరు ఉంది. మార్కెట్లో లభిస్తున్న ఇతర 3 బాండుల ట్రాన్సిస్టర్లలో ఉన్న స్పీకర్లకన్న ఇది 20% పెద్దది. శబ్దంలో దీనివలన కలిగిన వ్యత్యాసం ఆశ్చర్యకరం.

5 బ్యాటిటోన్ మిక్కిలి చవకైనదా? బుష్ డీలరు వద్దకు వెళ్ళి, దానిని ఎన్నుకోండి. తీసుకు వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నారా? దానిని వెండుకోనేవున్నారు. మళ్ళీ ఒకసారి పరిశీలించండి. చూశారా? దానికి మిక్కిలి అందమైన మరియు తగిన నాణ్యతా ఉంది. మార్కెట్లో లభిస్తున్న ఏ ఇతర 3 బాండుల ట్రాన్సిస్టరుకు సాటి కాదు.

బుష్
సాంకేతిక నిపుణులు —ఇతి రేడియోకు అండదండ

ఆంధ్ర జిల్లాల బుష్ డిస్ట్రిబ్యూటరు:
నారాయణ్ రేడియో స్టోర్సు
విజయాటాకీస్ సెంటర్ * ఫోన్: 6489 * విజయవాడ-2.
మీకు దగ్గరగానున్న బుష్ డీలర్ వద్ద నెడ చూచి కొనండి!

ఇదిగో చూడండి!
CCM వారి మిరాబో
2×2 ఫుల్ వాయిల్స్ ఇప్పుడు బీరెలుగా దొరుకుతున్నాయి.

"మిరాబో" 2 X 2 ఫుల్ వాయిల్స్ ఇప్పుడు బీరెలుగా దొరుకుతున్నాయి. నాణ్యమైనవి. శ్రేష్ఠమైనవి. ఏంబ్రిక్రిన (ముడతలు పడనివి) చేయబడినవి. మేలైన ఈజిప్ట్ పత్తితో నేయబడిన ఈ బీరెలు ధరించటానికి మిక్కిలి శ్రేష్ఠమైనవి. సాధారణులలోమ ప్రింటులలోను దొరుకును.

మరియు అంతకన్న కొంత బీరెలు నివిధరంగులలోను ప్రింటులలో దొరుకును.

CCM రిటైల్ షో రూమ్స్:
17/98 ఒప్పనక్కార స్ట్రీట్, కోయంబత్తూరు-1.
887, మెయిన్ రోడ్, కోవిల్ పట్టి

ది కోయంబత్తూర్ కాటన్ మిల్స్ లిమిటెడ్
కోయంబత్తూరు-16

విక్రయదారులు:
వెంకటేష్ వస్త్రాలయ
కోయంబత్తూరు-2
మద్రాసు-1

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226